# GOVT. COLLEGE FOR WOMEN (A)
# GUNTUR, A.P.

## LITERARY FORUM

A Platform for Nurturing and Showcasing Literary Talent

# LaLit

YEAR: 2023 Quarter: 2 ( April-June) Vol: 1 ISSUE: 2
















। विद्यातुराणां न सुखं न निद्रा। क्षुधातुराणां न रुचि न बेला ॥

# LaLit

(Language & Literature : The e - Magazine)


## EDITORIAL BOARD

### CHAIR PERSON

DR. V.R. JYOTSNA KUMARI (Principal)

### Magazine Committee Convenor

Sri. K. Chandrasekhara Rao

### Literary Forum Convenor

Dr. S. Divija Devi

### Members

**Dept. of English**

1. Dr. K. Padmaja
2. Smt. M. Vijaya Lakshmi
3. Dr. N. Kutumba Rao
4. Dr. G. Srinivasulu
5. Dr. G. Seshu
6. Dr. P. Anitha
7. Smt. T. Pranayaja

**Dept. of Hindi**

1. Dr. K. Vijaya Kumari

**Dept. of Telugu**

1. Dr. K. Suresh Kumar
2. Dr. V. Bhavani
3. Dr. D. Dhathri Kumari
4. Dr. P. Vijaya Lakshmi

**Dept. of Sanskrit**

1. Dr. Ch. Praveen Kumar

**Dept. of Urdu**

1. Sri Sd. Khadar Bhasha

# సంపాదకీయం

కేయూరాణి న భూషయంతి పురుషం హారాన చంద్రోజ్జ్వలా
న స్నానం న విలేపనం న కుసుమం నాలంకృతా మూర్ధజా:
వాణ్యేకా సమలంకరోతి పురుషం యా సంస్కృతాధార్యతే
క్షీయన్తే ఖలు భూషణాని సతతం వాగ్భూషణం భూషణం.
- (భర్తృహరి నీతిశతకం )

మనిషికి బంగారు ఆభరణాలు, ముత్యాల హారాలు అలంకారం కాదు. పూల మాలలు, పరిమళ ద్రవ్యాలు, స్నానాలు ముఖ్యం కాదు. అవన్నీ క్షీణించేవే, క్షీణించనివి మంచి మాటలు. ఆ మాటలే సిసలైన ఆభరణం. సంస్కారంతో కూడిన మాటలే మనిషికి అసలైన అలంకారం. అని భర్తృహరి రచించిన నీతిశతకం లోని ఈ శ్లోకానికి అర్థం.

ఆ అలంకారం మనకు పుస్తక పఠనం వలన వస్తుంది. అందుకే 'పుస్తకం హస్త భూషణం' అంటారు. మనిషిలో అజ్ఞానాన్ని తొలగించి ఉన్నత వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో పుస్తక పఠనం పాత్ర ఎనలేనిది. అందుకే, 'చిరిగిన చొక్క అయినా తొడుక్కో, మంచి పుస్తకం కొనుక్కో' అన్నారు కందుకూరి వీరేశలింగం గారు. చాలామంది మేధావులకు చిన్నప్పటి నుంచే పుస్తక పఠనం ఒక అలవాటు గా ఉంటుంది. వీధి లైట్ల కింద చదువుకొని ఎంతోమంది జీవితంలో అత్యున్నత స్థానానికి చేరిన కథనాలూ మనకు తెలుసు. ఏకాగ్రతను మెరుగు పరుచుకోవడానికి పుస్తక పఠనం ఒక గొప్ప సాధనం. మంచి పుస్తకం ఓ జ్ఞాన నిధి లాంటిది. ఒక మంచి పుస్తకాన్ని మొదటిసారి చదివితే కొత్త స్నేహితుని పొందిన ఆనందం, రెండవసారి చదివితే పాత స్నేహితులని కలసిన ఆనందం కలుగుతాయి అంటారు.

మంచి పుస్తకాలు మన ఆలోచనా పరిధిని పెంచుతాయి. మంచి ఆలోచనలను కలిగిస్తాయి. మంచి ఆలోచనలు సమాజం పై మంచి ప్రభావాన్ని చూపిస్తాయి. సామాజిక స్పృహ పెరుగుతుంది. సమయస్ఫూర్తి, వాక్చాతుర్యం అలవడుతాయి. ఎందరో మహానుభావుల జీవిత అనుభవాలు మనకు

మార్గదర్శనం చేస్తాయి. జీవితానికి ఒకొత్త అర్థము, పరమార్థము ఏర్పడుతుంది. లక్ష్యసాధనకు తోడ్పడుతాయి. ఒత్తిడిని తగ్గిస్తాయి, నైతికతను, విలువలను పెంచుతాయి. సామాజిక సంబంధాలు, అనుబంధాలు దృఢమవుతాయి. అన్నిటినీ మించి విశ్వజనీన దృక్పథం ఏర్పడుతుంది.

‘కంప్యూటర్లు’, ‘ల్యాప్ టాప్లు’, ‘ఫోన్లు’ లాంటి ‘ఎలక్ట్రానిక్’ పరికరాల వినియోగం పెరగడంతో వాటిలోనే చదవడం క్రమంగా పెరుగుతుంది. తాజా సమాచారం అంతర్జాలంలో తేలిగ్గా లభించడం పెద్దగా ఖర్చు లేకుండా దృశ్య, శ్రవణ పద్దతి ద్వారా సమాచారం లభించడం తదితర కారణాలవల్ల నేటి తరం యువత ‘ఎలక్ట్రానిక్’ పరికరాలను తమ జ్ఞానవాహికలుగా ఉపయోగించుకుంటున్నారు.

**‘KINDLE’** లాంటి **e-Reader** లు అందుబాటులోకి రావడం, వాటిల్లో ఎన్నో జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రసిద్ధ పుస్తకాలు కూడా నామమాత్రపు రుసుముకే లభించడం వల్ల ఎలక్ట్రానిక్ ఉపకరణాల ద్వారా పుస్తకాలను చదవడానికి నేటి తరం ఆసక్తి చూపిస్తున్నారు. గురువులకే గురువుగా ‘గూగుల్’ లాంటి ‘సెర్చ్ ఇంజన్లు’ తోడ్పడుతున్నాయి. వాటిని అందిపుకచ్చుకోవాడమే మన చేతుల్లోవుంది.

పుస్తక పఠనంలో కొత్త ప్రపంచాన్ని తెలుసుకోవడానికి ఆస్కారం లభిస్తుంది. ఒంటరితనాన్ని దూరం చేయడంతో పాటు జీవితం మీద సానుకూల దృక్పథం ఏర్పడటానికి పఠనం తోడ్పడుతుంది. విద్యార్థుల్లో విలువలను పెంపొందించి వివేకం అందించే పుస్తకాలు వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడతాయి.

విస్తృత పఠనం, కాస్త ప్రయత్నం, కాస్త సాధన, సృజనాత్మక ఆలోచన మరో నూతన ఆవిష్కరణకు నాంది అవుతుంది. కాబట్టి మనం ఆ దిశగా పయనిద్దాం.

డా. యస్. దివిజాదేవి,



తెలుగు అధ్యాపకురాలు.



# INDEX


| S.No | Name of the Topic | Name of the Other | Page |
|---|---|---|---|
| 1 | Behind the layers of tears | Dr. K. Padmaja | 06 |
| 2 | O My Friend | Sri K. Chandrasekhar Rao | 08 |
| 3 | పరిశోధన (శ్రీమతి గాలి ఇందిరా వందనం) | Dr. S. Divija Devi | 10 |
| 4 | 'దీపశిఖా' కాళిదాసః | Dr. Ch. Praveen | 15 |
| 5 | లక్ష్యం | Dr. M. Hanumantha Raju | 18 |
| 6 | अंजानी रहे | Dr. N. Praveena Kumari | 20 |
| 7 | నిత్య జీవితంలో సామెతలు | Dr. P. Vijaya Lakshmi | 21 |
| 8 | On Becoming "Another You" | Dr. G. Seshu | 24 |
| 9 | ఋతుపవనాలు | SK. Mahammad Rafi | 26 |
| 10 | రసోల్లాసఝరి – "ఇలా రువ్వుదామా రంగులు" | Kum. G.V.S. Pranayini Devi | 31 |
| 11 | A Hymn to our Alma Mater | Mrs. T. Pranayaja | 34 |
| 12 | I Will Bloom | Dr. Anitha | 36 |
| 1 | బంగారు పంజరం | D. Sushma Latha - I B.Sc, (MSCS) | 37 |
| 2 | ఆశయం | Sreevani - I B.Com (C.A) | 39 |
| 3 | విజయ తీరాలు | K. Lakshmi - I B.A (SHT) | 41 |
| 4 | స్నేహం..... | Ch. Sudha - II B.A(SHT) | 42 |
| 5 | నిన్ను నే చేరుకోగలనా ! | Sk. Ruksana - I B.A(PEP) | 43 |
| 6 | శిల్పి | M. Kanaka Durga - I B.Sc, (MSCS) | 44 |

| | | | |
|---|---|---|---|
| 7 | 'స్వేదం ఖరీదు.....?' - సమీక్ష | Aalapati Renu Sri - I B.Com, (CA) | 45 |
| 8 | బొబ్బిలి యుద్ధం | K. Sai Sudha I B.Sc, (MPCS) | 47 |
| 9 | పచ్చని చెట్లు – ప్రగతికి మెట్లు | B. Devi Sri - I B.Sc (MSCS) | 49 |
| 10 | Brown Girls Confession | A.S. Yasmeen - II B.Sc, (Data Science) | 51 |
| 11 | Skit on Emotional Intelligence | Priya Sri, Sankeerthana, Mercy, Lahari, IB.Sc(BZC) | 52 |
| 12 | Presentation on – Etymology | Sk. Asma - II B.A (TTM) | 55 |
| 13 | Indo European languages | G. Prashanti - II B.A (TTM) | 58 |
| 14 | Various Influences on English Language | Sk. Sanah-II B.A (TTM) | 61 |
| 15 | నాకు నచ్చిన పద్యం | M. Lavanya - I B.Com (G) | 63 |
| 16 | పొడుపు కథ | Ch. Akhila - I B.Com (G) | 64 |
| 17 | ఇదుగో పులి అంటే  అదిగో తోక అన్నట్లు | S. Mahima - I B.Com  (G) | 65 |
| 18 | యక్షగానం లో 'రసన' | B. Komali - I B.Com (G) | 66 |
| 19 | అంతా మన మంచికే | K. Shobha - I B.Com(G) | 68 |
| 20 | నాకు నచ్చిన కథ – 'కాలం మారుతోంది' | M. Supriya - I B.Com(G) | 70 |
| 21 | భారతీయ సంస్కృతి సంప్రదాయాలు | D. Naga Lakshmi - III B.Sc (Data Science) | 72 |
| 22 | తెలుగు భాష – సంస్కృతి | K. Vaishnavi - III B.A (TTM) | 75 |
| 23 | Urdu | Md. Husna ; B.Com  (B&AT) | 78 |
| 24 | Photo Gallery | | 79 |
| 25 | Student Presentations | | 80 |

# Behind the layers of tears

"When she comes to mind she is remembered much"

Translation of Devi Priya's **"Kanniiti Porala Venuka"**

**Dr. K. Padmaja**
**Professor of English**
**Govt. College for Women (A), Guntur.**

Without giving those few moments
that I waited for the whole life
you left without mercy
you left...
without saying even the small word with your eyes
"bye dear"

now all are
nights with no stars and
eyes with no dreams
now all are
winds without perfumes and
fires without warmth
now all are
clouds that don't know moisture and
creepers that have gone dry
here, for me, now
the sea swallowing the sun and
the stars surrounding and killing the moon
are common sights ...

****

I sleep somewhere
I wake up somewhere else
like the erstwhile  kajal eyes of yours
now I go around myself
do you know?
now I
learnt to sleep with open eyes
like the fish that are like your glittering eyes

I'm collecting and seaming
the do re mi notes that have fallen shattered from
the tune that is being sung which
is suddenly severed



# O My Friend!

**Sri. K. Chandrasekhar Rao,**

**Lecturer in English,**

**Govt. College for Women (A), Guntur.**

From a distance you were a silhouette
As you neared me you were a shape
The moments you went past me
Never caring to notice my presence
Never turning your head to look at me
You made an impression of a person.
The minutes you looked at me
Solidified you into someone.
The day a smile glowed on your face
The distance between you and me
Seemed suddenly shortening.
As you remained as an acquaintance
I was a well-wisher of yours.
When you became a friend of mine
You shared your feelings
You confided in me
You trusted me

You did not hesitate to call me

Any time for anything.

Now, for me...

You are a thought, an emotion and a spirit

You are a responsibility

You are an amalgam

of body and mind and soul

An inseparable part of my consciousness.

You have me as a friend, a brother, a father and a mother.....all in one.



# పరిశోధన

## (ఆచార్య నిత్యానందరావు గారి పరిశోధనా వ్యాసం - ఉస్మానియా విశ్వవిద్యాలయం లో తొలి తెలుగు అధ్యాపకురాలు గాలి ఇందిరా వందనం)

సేకరణ
డా. యస్. దివిజాదేవి,
తెలుగు అధ్యాపకురాలు.
ప్రభుత్వ మహిళా కళాశాల, గుంటూరు.

సమ్మిళిత వాస్తవముల నూతన ఆవిష్కరణే పరిశోధన. పరిశోధన వాస్తవాల ఆధారంగా ఒక నూతన విషయాన్ని ఆవిష్కరించాలి, మరుగున పడిన విషయాలను వెలికి తీయాలి, ఇదంతా ఒక ప్రణాళికా బద్ధమైన వ్యవహారం. దీనికోసం శారీరక మానసిక సంఘర్షణలనూ ఎదుర్కోవాలి. ఆ పరిశోధనా ఫలితం మాత్రం అనిర్వచనీయ ఆనందానుభూతుల్ని మిగులుస్తుంది. ఈ వ్యవహారం కొందరికే సాధ్యం. అలాంటి ఓ నిత్య పరిశోధకులే మా గురువుగారు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాక లో విశ్రాంత ఆచార్యులు, ఆచార్య వెలుదండ నిత్యానందరావు గారు. విశ్రాంతి ఉద్యోగానికే కానీ పరిశోధనకు కాదు అనే వీరు, వీరికి దొరికిన ఒక చిన్న ఆధారం ఆధారంగా గుంటూరు వాస్తవ్యురాలు గాలి ఇందిరా వందనం గారిని ఉస్మానియా విశ్వవిద్యాలయ తొలి మహిళా అధ్యాపకులు గా ఇటీవలే గుర్తించారు. వారికి సంబంధించిన అనేక విషయాలను శ్రమ కోర్చి సేకరించారు. మన కళాశాల అధ్యాపకులు కూడా ఇందుకు సహకరించారు.

అంతకు ముందు ఆచార్య నాయని కృష్ణకుమారి గారికి ఉస్మానియా విశ్వవిద్యాలయ తొలి మహిళా అధ్యాపకులుగా గుర్తింపు ఉంది.

గాలి ఇందిరా వందనం గారు మన కళాశాల తెలుగు శాఖ లో కూడా అధ్యాపకులుగా పనిచేసినందున వీరి వ్యాసాన్ని యధాతాదంగా ఆచార్య వెలుదండ నిత్యానందరావు గారి అనుమతితో ప్రచురించడం జరిగినది. ఈ పరిశోధనా వ్యాసంలో గుంటూరుకు సంబంధించిన కొన్ని చారిత్రక విషయాలు కూడా ఉన్నాయి ఈ వ్యాసం మూసి పత్రిక జులై సంచిక లో ప్రచురింపబడింది.

## ఉస్మానియా విశ్వవిద్యాలయం లో తొలి తెలుగు అధ్యాపకురాలు గాలి ఇందిరా వందనం

**ఆచార్య వెలుదండ నిత్యానందరావు.**

చరిత్ర ఎప్పుడు ఎలాంటి మలుపులు తీసుకుంటుందో ఎవరూ ఊహించలేరు. దాని మంచి చెడ్డలు మన అభిరుచులకు, ఇష్టానిష్టాలకు అనుగుణంగా వ్యాఖ్యానించుకుంటాం. అయ్యో! ఇలా జరిగి ఉంటే ఎంత బాగుండేది. ఇలా జరగకపోయి ఉంటే బాగుండేది కదా! అని అనుకోవడం కూడా సాధారణ అంశం. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ 1940 దాకా చీకటి యుగమే. ఎంతటి మహా కవులయినా, ఎంతటి మహానుభావులైనా కాలం అనుకూలించకపోతే మౌనాన్ని, నిష్క్రియత్వాన్ని ఆశ్రయించక తప్పదు. 1938 వందేమాతర ఉద్యమానంతరం 1940 లో ఉస్మానియాలో ఎం.ఎ తెలుగు ప్రారంభమైంది.

1942లో పల్లాదుర్గయ్య, 1947లో ఈటూరి లక్ష్మణరావు, (సమాచారశాఖలో పనిచేసి1965లో దివంగతులయ్యారు. సమగ్రవ్యాసం కోసం చూడుడు. నా అక్షరమాల పుటలు(532-537)1949లో కే. గోపాలకృష్ణారావు ఉత్తీర్ణులయ్యారు. 1946లో రాయప్రోలు సుబ్బారావు రిటైర్ అయి వరంగల్ డిగ్రీకళాశాలకు వ్యవస్థాపక ప్రిన్సిపల్ అయ్యారు. ఖండవల్లి లక్ష్మీరంజనం, చెలమచర్ల రంగాచార్యులు, కే. గోపాల కృష్ణారావులు తెలుగుశాఖలో అధ్యాపకులు. ఇది 1950 వరకు ఉన్న ఉస్మానియా తెలుగుశాఖ ముఖచిత్రం.

1948 సెప్టెంబర్ లో పోలీస్ చర్య జరిగింది. మేజర్ జయంత్ నాథ్ చౌదరి కొంతకాలం పాలించాక ఎం.కే. వెల్లోడి అనే సివిల్ అధికారి హైదరాబాద్ స్టేట్ ముఖ్యమంత్రి అయ్యారు. హైదరాబాద్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పడింది. తెలుగుశాఖకు అధ్యాపకుల నియామకం జరిగింది. ఎక్కడి వారైనా దరఖాస్తు చేసుకోవచ్చు. విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు అలియావర్ జంగ్, తెలుగుశాఖ అధ్యక్షులు ఖండవల్లి లక్ష్మీరంజనం, విషయ నిపుణులు మదరాసు విశ్వవిద్యాలయానికి చెందిన కోరాడ రామకృష్ణయ్య, పబ్లిక్ సర్వీసు కమీషన్ సభ్యులైన ఆచార్య తనికెళ్ల వీరభద్రుడు తదితరులు ఎన్నిక కమిటీలో సభ్యులుగా ఉండి ఉంటారు. అప్పుడు ముగ్గురు తెలుగుశాఖకు అధ్యాపకులుగా ఎన్నికయ్యారు.

**1. వెల్లలూరి వెంకట రాఘువ శర్మ:** ( జననం.3-9-1912) చిత్తూరు ప్రాంతీయుడు. మద్రాస్ లో ఎం.ఓ.ఎల్ చేశారు. అద్భుతమైన పండితుడు. వెంటనే చేరిపోయారు. చేరిన తేది. 10-8-1950. విద్యార్థులను అమితంగా ఆకట్టుకొన్నారు. ఎంతగా అంటే వారి శిష్యులు ఇప్పుడు 90 దాటిన వారు ఉన్నారు. ఇప్పటికీ ఆయనను ప్రశంసిస్తారు. కానీ ఏడాదిన్నర తిరగక ముందే రాజీనామా ఇచ్చి వెళ్లిపోయారు. ఎంఏ ద్వితీయ సంవత్సరంలో బి రామరాజు గారికి, బి.ఎ ద్వితీయ సంవత్సరంలో సి నారాయణ రెడ్డి, ఇరివెంటి కృష్ణమూర్తి గారలకు, బి.ఏ మొదటి సంవత్సరంలో ఎం.కులశేఖర రావు గారికి రాఘువ శర్మ గారు పాఠాలు చెప్పారు (సమగ్రవ్యాసం కోసం చూడుడు. నా అక్షరమాల పుటలు 592-596 అయితే జన్మించిన తేది, తెలుగుశాఖలో చేరిన తేది అధికారికంగా ఆనాటికి దొరకకపోవడంతో అక్కడ పేర్కొనలేదు).

**2. దివాకర్ల వెంకటావధాని:** విశాఖపట్నం నుంచి వచ్చి ఎన్నికయ్యారు. ఆయన విశాఖపట్నం నుంచి రావాలా వద్దా అన్న ఊగిసలాటతో కొంత వ్యవధి కోరుకున్నారు. నాన్చి, నాన్చి మొత్తం మీద 1951 జులై 9న చేరారు. హైదరాబాదులో నిలదొక్కుకొని అసాధారణ ప్రతిభాశాలిగా, మహావక్తగా, ఆదర్శ అధ్యాపకునిగా తెలుగు శాఖకు శాశ్వత కీర్తి ప్రతిష్ఠలు తెచ్చిపెట్టారు.

**3. మూడవ వ్యక్తి కుమారి గాలి ఇందిరా వందనం:** ఆ రోజుల్లో ఉద్యోగం కోసం వచ్చిన దరఖాస్తుల్లో కొత్తపల్లి వీరభద్రరావు లాంటి మగవారివి ఉన్నాయి తప్ప ఆడవారివి లేకుంటాయని ఊహించడానికి పెద్దగా కష్టపడాల్సిన పనిలేదు. మద్రాసు, ఆంధ్రవిశ్వవిద్యాలయాలు తప్ప మరేవీ లేవు. అప్పటివరకు అర్హులు వేళ్ళ మీద లెక్కించదగిన వారే.

కుమారి గాలి ఇందిరా వందనం ఒక క్రైస్తవ వనిత. గుంటూరు వాస్తవ్యురాలు. తల్లిదండ్రులు రత్నమ్మ, గాలి వందనం. తమిళనాడు పద్ధతిలో తండ్రి పేరు చివర పెట్టుకొని ఇందిరావందన మయ్యారు జన్మించిన తేదీ. 20-8-1922. (1920 అని మొదటి రిజిస్టర్ లో ఉంది. అది అచ్చుతప్పు కావచ్చు. తర్వాతి రిజిస్టర్ లో 1922 అని సవరించి ఉంటారు. నేను 1922 అనే భావిస్తున్నాను.ఏదైనా నష్టం లేదు.) తల్లిదండ్రులు విద్యావంతులైతే పిల్లలను

చక్కగా చదివించగలరనడానికి వారే ఉదాహరణ. వందనం గారు మద్రాస్ ప్రెసిడెన్సిలో జిల్లా విద్యాశాఖాధికారి. 9 మంది సంతానంలో ఇందిరగారు మూడవ సంతానం. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో జపాన్ వారు బాంబులు వేస్తారన్న భయంతో ఆంధ్రవిశ్వవిద్యాలయం గుంటూరుకు తరలివచ్చింది. (1942-1946) పింగళి లక్ష్మీకాంతం, గంటి జోగి సోమయాజి, దువ్వూరి వెంకటరమణ శాస్త్రి మొదలైన వారు అధ్యాపకులు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం గుంటూరులో ఉన్నకాలంలో బి.ఎ ఆనర్స్ పూర్తి చేసిన ఇందిరావందనం ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యాపకురాలిగా ఎంపికయ్యారు. 6-3-1950న కోఠి, మహిళా కళాశాలలో చేరారు. మెదటి నెలజీతం 300రు. అప్పటి ప్రిన్సిపల్ Dr.G.M లిన్నెల్ అనే పాశ్చాత్య వనిత. అంతా కొత్త వాతావరణం. నిజాం రాజ్యంతో ఏ మాత్రం సంబంధం లేని ప్రాంతం నుండి వచ్చారు. ఇంటర్, డిగ్రీ క్లాసులు చెప్పారు. ఆనాడు ఆమె క్లాసుల్లో ఉన్న విద్యార్థినులు పి.యశోదారెడ్డి, వి. సీతా కళ్యాణి, సంయుక్తారెడ్డి గారలు తదనంతరకాలంలో తెలుగుశాఖలో అధ్యాపకులయ్యారు. ఒక సంవత్సరం probation కూడా దిగ్విజయంగా పూర్తి చేసుకొన్నారు.

ఇంతలో గాలి ఇందిరా వందనంగారికి టి. జాన్ మోసెస్ విల్సన్ గారితో పెళ్లి కుదిరింది. ఇక్కడ ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి తమ దేశం (బ్రిటిషాంధ్ర- గుంటూరు) వెళ్లిపోయారు. విల్సన్ గారు రైల్వే సర్వీస్ కమిషన్ చైర్మన్ గా, గోదావరి జిల్లాల పార్లమెంట్ సభ్యుడిగా వ్యవహరించారు. శ్రీమతి ఇందిరా విల్సన్ గుంటూరులోని లేడి హోప్ కాలేజి (నేటి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల) లో తెలుగు అధ్యాపకులుగా చేరారు.

విల్సన్ ఇందిరా దంపతులకు ఐదు మంది మగ పిల్లలు. ఆడపిల్లలు లేరు. ఉద్యోగం చేయాల్సిన అవసరం లేకపోవడం, వరుస కాన్పులు, మొత్తం మీద ఓ పదేళ్లపాటు మధ్య మధ్య సెలవులతో ఉద్యోగం చేసి చివరకు రాజీనామా చేసినట్లుగా తెలుస్తుంది. ఇందిరగారి చెల్లెలు శ్రీమతి విమలావందనం భౌతికశాస్త్రోపన్యాసకురాలిగా ఇదే కాలేజిలో రిటైరయి రెండు దశాబ్దాలకిందటే అస్తమించారు. విల్సన్ గారి వెంబడి వివిధ ప్రాంతాల్లో ఉంటూ చివరకు మద్రాసులో స్థిరపడ్డారు. సంతానంలో ఒకరు బెల్జియంలో, మరొకరు అమెరికాలో, మరో

ఇద్దరు చెన్నైలో స్థిరపడ్డారు. 1987 డిసెంబర్ లో గాలి ఇందిరా విల్సన్ క్రీస్తు పిలుపునందుకని పరలోక ప్రయాణం చేశారు.

వెంకట రాఘువ శర్మ, గాలి ఇందిరా వందనం స్థిరంగా నిలదొక్కుకొని ఉస్మానియా విశ్వవిద్యాలయంలోనే ఉండి ఉంటే స్థాన బలం వల్ల, అవసరాల నిమిత్తం వల్ల డాక్టరేట్లు చేసి వక్తలుగా, రచయితలుగా, అధ్యాపకులుగా పేరు గడించే వారేమో! ఏమో ఎవరు చెప్పొచ్చారు!? అధికారికంగా వారిద్దరూ నియమితులయ్యారు. ఏడాదిన్నరలో వెళ్లిపోయారు. వారిరువురు బయటకు వెళ్ళాక ఏ రకమైన సాహిత్య కృషి చేసినట్లు కనబడడంలేదు. వారు ఖాళీచేసిన స్థానాల్లో వచ్చిన బి. రామరాజు, నాయని కృష్ణకుమారి గారలు వెలిగిపోయిన సంగతి అందరికీ తెలిసిందే.

[అధికారిక సమాచారమున్న ఉద్యోగుల జాబితాలు. ఆచార్య కొలకలూరి ఇనాక్ గారు చేసిన సూచన, గాలి ఇందిరావందనంగారి చెల్లెలి కుమారులు శామ్యూలు గారు అందించిన ఫోటో, వ్యక్తిగతవివరాలు వ్యాసరూపకల్పనకు మూలం. అందరికీ కృతజ్ఞతలు.



శ్రీమతి గాలి ఇందిరా వందనం గారు

# 'దీపశిఖా' కాళిదాసః !

**Dr. Ch. Praveen**
**Lecturer in Sanskrit.**
**Govt. College for Women (A), Guntur.**

**పురాకవీనామ్ గణనా ప్రసంగే**

**కనిష్ఠకాధిష్ఠిత కాళిదాస్య ।**

**అద్యాపి తత్తుల్య కవే రభావాత్**

**అనామికా సార్థవతీ బభూవ ॥**

కవికుల గురువైన కాళిదాసు భారతీయ కవులతో అగ్రగణ్యుడు. ఈ మహాకవి వ్యాస వల్మీకుల తరువాత అంతటి గొప్పస్థానాన్ని పొందినవాడు. పూర్వం కవుల యొక్క గణన సమయంలో కాళిదాసు చిటికెన ప్రేలుతో లెక్కింపబడినాడు. తరువాత అంతటి కవి లేకపోవుటచే చిటికెన వేలు ప్రక్కన ఉన్న ప్రేలు అనామికగా నేటికి పిలవబడుతోంది. అంతటి మహాకవి కాళిదాసు.

కాళిదాసు మహాకవి ప్రకృతి వర్ణనకు, అద్భుతమైన ఊహాశక్తికి, భాషాసౌందర్యానికి ఆశ్రయమైన కావ్యరచన చేసాడు. రఘువంశం, కుమారసంభవం, మేఘదూతం - అనే మహాకావ్యాలు రాసాడు. అభిజ్ఞానశాకుంతలం, విక్రమోర్వశీయం, మాళివికాగ్నిమిత్రం అనే గొప్ప నాటకాలు రచించాడు. "ఉపమ" అనే అర్థాలంకారాన్ని ఔచిత్యయుక్తంగా, అత్యంత చమత్కార భరితంగా ప్రయోగించటంలో అద్వితీయుడు కాళిదాసు. అందుకే సాహితీ పరిశోధకులు ఇలా అన్నారు....

**ఉపమా కాళిదాసస్య**

**భార్యవేరర్థ గౌరవమ్ ।**

**దండిన్య పదలాలిత్యం**

**మాఘేసంతి త్రయోగుణాః ॥**

**ఉపమాలంకారప్రయోగంలో కాళిదాసు చేయితిరిగిన మేటికవి. ఆయన ఉపమలు అప్రయత్న సిద్ధములు - రఘువంశ ప్రారంభంలో జగత్ పితరులైన పార్వతీపరమేశ్వరులను.....**

**వాగర్థా వివ సంపృక్తౌ**

**వాగర్థ ప్రతిపత్తయే ।**

**జగతః పితరౌ వందే**

**పార్వతీపరమేశ్వరౌ ॥**

**అంటూ వాక్కు, అర్థములను ఆదిదంపతులతో పోల్చి వాటి అవినాభావసంబంధాన్ని సూచించాడు. ఈ ఉపమ ద్వారా సమస్త వాఙ్మయం పార్వతీపరమేశ్వర స్వరూపమే అని నిరూపించాడు.**

**కాళిదాసు రచనలన్నింటిలోను ఈ ఉపమాలంకారం చేయివేసిన చోటల్లా తటాలున తగులుతూనే ఉంటుంది. అయితే తక్కిన ఉపమలన్నీ ఒక ఎత్తైతే రఘువంశంలో ఇందు మతీ దేవిని దీపశిఖగా పోల్చుతూ వర్ణించిన ఉపమ ఒకటీ ఒక ఎత్తు. ఆశ్లోకమిది.**

**సంచారిణీ దీపశిఖేవ రాత్రౌ**

**యం యం వ్యతీయాయ పతిం వరాసా**

**నరేంద్ర మార్గాట్ట ఇవ ప్రపేదే**

**వివర్ణ భావం సస భూమిపాలః**

ఈ శ్లోకం రఘువంశంలోని ఇందుమతీ స్వయంవర ఘట్టం లోనిది. అది ఇందుమతి స్వయంవర సభ. ఆ సభలో ఇందుమతీదేవి నడుస్తున్న దీపశిఖవలె ఉంది. చీకట్లో రాజవీధిలో ఒక దీపశిఖ  నడిచి పోతూ ఉంటే ఒక్కొక్క రాజభవనపుగుమ్మం, జ్వాల దగ్గరవుతున్న కొద్దీ ప్రకాశమానమవుతూ జ్వాల దాటిపోగానే చీకట్లో మునిగిపోతున్నట్లుగా, ఒక్కొక్కరాజు ముఖం ఇందుమతి సమీపిస్తూ ఉంటే ప్రకాశిస్తూ, ఆతనిని దాటిపోతూంటే ముఖం నిరాశతో నల్లబడిపోతుంది. ఇది ఒక గొప్ప ఊహాచిత్రం ఒక అద్భుతమైన పోలిక.

ఇందులో ఇందుమతి (సా), ఉపమేయం. దీపశిఖ ఉపమానం. వలె (ఇవ) ఉపమావాచకం. వివర్ణ భావాన్ని పొందటం సమానధర్మం. ఒకస్వయంవర సభను, అందులో ఆసీనులైన రాజుల మనోభావాలను ప్రతి బింబించే వారి కవళికలను కాళిదాసు ఈ శ్లోకంలో నన్యతో దర్శనంగా వర్ణించాడు.

ఈ శ్లోకం వల్లనే 'దీపశిఖా కాళిదాసః' అనే ప్రసిద్ధి సాహితీలోకంలో స్థిరపడింది.



# లక్ష్యం

డా. యం. హనుమంత రాజు,

జంతుశాస్త్ర అధ్యాపకులు,

Govt. College for Women (A), Guntur.

- ప్రతీ పౌరుడికి హక్కులతో పాటు విధులు, బాధ్యతలు కూడా ఉంటాయి.
- హక్కులను సాధించుకోవాలి బాధ్యతలను తీసుకోవాలి.
- అర్హత, అవసరం ఉన్నా, లేకున్నా అందరూ డబ్బు, అధికారం, సుఖాలను కోరుకుంటారు.
- నవసమాజం కోసం అందరూ పాటుపడాలి. దానికోసం ఎవరూ వేరుగా రారు. మనకు మనమే ఒక అడుగు వెయ్యాలి. ఒకసారి విఫలమైనా విజయం తథ్యం.
- మన లాభం మానుకొకపోయినా, పక్కవారికి నష్టం కలిగించకూడదు.
- ఎవరి దారిన వారు వెళ్ళినా క్రమశిక్షణతో, సమభావనతో కొంతైనా ప్రారంభమవుతుంది విజయలక్ష్యం.
- కళ తన లోని మామూలు మనిషికి పుట్టుకతో వచ్చిన ఆ గంధర్వ అంశకు మధ్య సేతువు నిర్మించే కృషితోనే కళాకారుడు పండిపోతాడు.
- కళ ఆత్మను ఉన్నతీకరిస్తుంది.
- కళ మానవ సమాజాన్ని మహానీయత వైపు నడిపిస్తుంది.
- కళ మనిషి ఆదిమదశ నుండి కూడా ఉంది.
- అజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి , ఆలోచనా పరిధిని విస్తృతం చేసుకోవడానికి, ఉన్నత వ్యక్తిత్వాన్ని సముపార్జించుకోవడానికీ మనిషికి ఎన్నో మార్గాలున్నాయి. వాటన్నిటిలో ఉత్తమమైనది పుస్తక పఠనం.
- విజయం కావాలనుకుంటే మనిషి ముందు మారాలి.
- మంచిని పెంచుకొని, చెడును తెలుసుకొని ముందుకు వెళ్ళాలి.
- మార్పు అనేది 20 వ శతాబ్దపు 'స్లోగన్'.
- మారుతున్న కాలానికి తగ్గట్టుగా నువ్వు నీ బాటను మార్చుకొని గమ్యం చేరుకోవాలి.
- ఒక అపజయం పది విజయాలకు నాంది. అపజయం కలిగినప్పుడు ఆగిపోకుండా మళ్ళీ మళ్ళీ ప్రయత్నిస్తే గెలుపు సాధిస్తారు.

- తన మనస్సును తాను జయించిన వాడే నిజమైన వీరుడు.
- తనను తాను వశపరుచుకోగల మనిషిని దేవతలు సైతం ఏమీ చేయలేరు. అతని జయాలను అపజయాలుగా మార్చలేరు.
- నిజాయితీగా బ్రతకడం ఒక యుద్ధం. గెలిస్తే వచ్చేది ఆత్మ తృప్తి.
- కానిది, చేత కానిది అనేది లేనేలేదు.
- ప్రతీ మనిషిలో ఊహించలేనంత నేర్పు, సామర్థ్యం ఉంటాయి. వాటిని ఉపయోగించుకోవాలి.
- సానుకూల ఆలోచనలు మనుషులను దగ్గర చేస్తాయి. ప్రతికూల ఆలోచనలు మనుషులను దూరం చేస్తాయి.
- ప్రాణాలు పోసేవి, తీసేవి ఉద్వేగాలే.
- ఆలోచనలకు విచక్షణ తోడు చేయడం అవసరం. అలా చేయకపోతే విచక్షణా రహిత సంఘటనలకు మనమే బాధ్యత వహించాలి.
- ఒక చిన్న పొరపాటుకు జీవితాంతం బాధ్యత వహించాలి. అందుకే పొరపాట్లు మన గ్రహ పాట్లు కాకుండా జాగ్రత్త వహిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలి.
- కన్నీటి పరిమళం, పన్నీటి పరిమళం కన్నా గొప్పది. పన్నీరు బాహ్య దుర్గంధాన్ని శుభ్రం చేస్తుంది. కన్నీరు హృదయ దుర్గంధాన్ని ప్రక్షాళన చేసి మనసుకు స్వాంతన చేకూరుస్తుంది.
- మనిషి కళ్ళే మనసుకు కిటికీలు. మనసు స్వచ్ఛంగా ఉంటే కంటిచూపు నిర్మలంగా ఉంటుంది.
- పుస్తకం మంచి నేస్తం. దానిని చదవడం అలవాటు చేసుకోండి.

***వనాలపై వేటు – భవితకు చేటు***



# अंजानी रहे

**Dr. N. Praveena Kumari,**
**Lecturer in Microbiology.**
**Govt. College for Women (A), Guntur.**

मालूम ही नहीं चना
पीछे मुड़कर दखने तक की
जीवन की इस रफ्तार में
कुछ पाया तो कितना कुछ कोया !

ना सीखी दुनियावी
ना श्री थी इतनी होशियारी
बस चलती गयी जो रास्ता सामने आया
जिंदगी तूने कहाँ लाया
की भीड में भी लगे अकेलापन
अब चल पड़ी अंजानी राहों में
खोजती हुई कभी न मिठनेवाली अपनापना !!



# నిత్య జీవితంలో సామెతలు

డా. పరుచూరి విజయలక్ష్మి,
తెలుగు అధ్యాపకురాలు,
ప్రభుత్వ మహిళా కళాశాల, గుంటూరు.

ప్రజా జీవితంలో భాష ప్రాధాన్యం ఎంత ఉందో మనందరికీ తెలిసిందే. అయితే భావ ప్రకటనలో భాష ప్రాధాన్యం పెరిగిన తరువాత ఆ భాషను అందంగా ఉపయోగించడం ఎలా? అనే ఆలోచన నుండి భాష సౌందర్యంలో భాగంగా వచ్చినవే అలంకారాలు, సామెతలు, జాతీయాలు, పొడుపుకథలు. ఎంత పెద్ద విషయాన్ని అయినా కుదించి అర్థవంతంగా చెప్పడానికి ఉపయోగించేవి సామెతలు. మనసులోని భావాలను అర్థవంతంగా ఎదుటివారికి అర్థమయ్యేటట్లు తక్కువ మాటల్లో అందంగా చెప్పడానికి ఈ సామెతలు ఉపయోగపడతాయి.

అయితే ఈ సామెతలు ఏఏ సందర్భాలలో వాడవచ్చో తెలియక పోవడంతో చాలా మంది వీటిని ఉపయోగించడానికి వెనకాడుతున్నారు. అలాంటి భాషాభిమానులైన వారి భయాన్ని పోగొట్టాలనే ఆలోచనతో కొన్ని సామెతలను ఏఏ అర్థాలలో, ఏఏ సందర్భాలలో వాడవచ్చో తెలియజేసే ఉద్దేశ్యంతో కొన్ని సామెతలను ఇక్కడ వివరించే ప్రయత్నంగా ఈ వ్యాసం రాయడం జరిగినది.

**“ఆలు లేదు చూలూ లేదు అల్లుడిపేరు సోమలింగం”**

పని ఏది ఇంకా మొదలే కాలేదు. అయిన ఫలితాన్ని గురించి ఆరాట పడేటపుడు ఈ సామెత వాడతారు.

**“గాల్లో దీపం పెట్టి దేవుడా నీవే దిక్కు అన్నట్లు”**

ఎటువంటి ప్రయత్నము చేయకుండా ఆపదలనుంచి గట్టెక్కాలి అనుకున్నపుడు వాడతారు.

**“కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు పుట్టాడన్నట్లు”**

ప్రయత్నమేమీలేకుండా గాని, చిన్న ప్రయత్నముతో గాని పెద్ద లాభము వచ్చి పడితే ఈ సామెత వాడతారు.

"ఏరు దాటాక తెప్ప తగలేయ్యటం"

మన అవసరం ఉనపుడు అవతలివారితో మంచిగా ఉండి అవసరం తీరాక పట్టించుకొకపోవడం.

"ఎత్తెత్తి కాలు ఎంగిలాకులో వేసినట్లు"

అతి జాగ్రత్తతో వ్యవహరించి కష్టాల పాలైతే ఈ సామెత ఉపయోగిస్తారు.

"దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి"

చీకట్లో ఏమీ చేయలేము. వెలుతురు ఉన్నపుడే పనిచేసుకోవాలి. అలాగేఎపుడో చేద్దాం చూద్దాం అని అశ్రద్ధ చేయకుండా అవకాశం ఉన్నపుడు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని చెప్పటానికి ఈసామెత వాడతారు.

"గుడ్డు వచ్చి పిల్లను వెక్కిరించడం"

ఎవరైనా పెద్దవాళ్లను తప్పుపట్టినపుడు, వాళ్ళకేదైనా సలహా ఇవ్వ జూపినపుడు ఈ సామెతను వాడతారు.

"అంత్య నిష్టూరం కంటే ఆది నిష్టూరం మేలు"

ఏదైనా పని చేయలేకపోతే మొదట్లోనే చేయలేనని చెబితే అవతలి వాళ్ళు మరో మార్గం చూసుకుంటారు.

అలాకాక చివర్లో చేయలేమని చెబితే మనమీదే ఆశలు పెట్టుకున్నవారు బాధపడటమే కాక మనలను నిందిస్తారు.

"నోరు మంచిదైతే ఊరు మంచిది అవుతుంది"

మనం మాట్లాడే తీరును బట్టి మనకు శత్రువులు మిత్రులు ఏర్పడతారు. అందరితో సరిగా మాట్లాడితే మనకు ఊరంతా బంధువులే అవుతారు. అదే నోరు మంచిదవడం అంటే.

**“అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు”**

**అన్నీ రకాల అవకాశాలు ఉంటాయి కానీ ఉపయోగించుకునే వీలు లేనపుడు ఈ సామెతను వాడతారు.**

**“రెడ్డొచ్చే మొదలాయే అన్నట్లు”**

**ఏదైనా విషయాన్ని చెబుతున్నపుడు మధ్యలో ఒకరు వచ్చి ఏమిజరిగింది అంటే మొదట నుంచి చెప్పాల్సి వచ్చినపుడు కానీ, మొదలుపెట్టిన పని కొంత జరిగాక మళ్ళీ మొదటికి వచ్చినపుడు కానీ ఈసామెతను వాడతారు.**

**“తలచినదే తడవు తాతకు కళ్యాణ మన్నట్లు”**

**అనుకున్నది ఆలస్యము లేకుండా, సమయం సందర్భం లేకుండా జరగాలి అని మొండికేసినపుడు ఈ సామెతను వాడతారు.**

**“అదుగో పులి అంటే ఇదిగో తోక అన్నట్లు”**

**ఏదైనా గాలి వార్త వ్యాపించినపుడు ఈ సామెత వాడతారు. ఒక చిన్న విషయాన్ని చాలాపెద్దదిగా కల్పనలు జోడించి చెబుతున్నపుడు వాడతారు.**

**“ఆడలేనమ్మ మద్దెల ఓడు అన్నట్లు”**

**ఏ పనైనా చేయలేక చేయలేనని ఒప్పుకోక ఎదుటివారిమీద తప్పు నెట్టేయడానికి ప్రయత్నించినపుడు ఈ సామెత వాడతారు.**

**“తాను మెచ్చింది రంభ తాను మునిగింది గంగ”**

**తనకు నచ్చిన విషయం ఎలాంటిదైనా గొప్పదే అంటున్నపుడు ఈసామెతను వాడతారు.**

**ఈ విదంగా అనేక రకాల సామెతలు మన జీవితంలో మన జీవనంతో పాటు ముడిపడి ఉన్నాయి. తెలుగు భాష ప్రాముఖ్యాన్ని కోల్పోతున్న ఈతరుణంలో నేటి యువత ఇవన్నీ తెలుసుకోవాలసిన అవసరాన్ని గుర్తించి ఈ విషయాలు కొన్ని వివరించడం జరిగినది.**

# ON BECOMING "ANOTHER YOU"

**Dr. G. Seshu,**
**Lecturer in English,**
**Govt. College for Women(A), Guntur.**

I was called crazy
For making the children learn leisurely,
For letting the children play,
And for not turning gold into "Hay."

I was also nutty
For buying a choclatee,
Instead of an IIT,
For not providing the irrelevant,
Which they termed "Talent."

I was called different
For being indifferent,
For not loading the heavy studies,
Into the minds of "Prodigies."

I was denied the laurels
For I showed the colours,
Shaded with morals,
Inherent in the Nature's laptops,
But unknown to the world of "Laptops."

They said, "I mismatched reality with a child's creativity."

And so, I was denied
For having tried,
the dance…
that involved Natures' "Trance."

I tried hard, telling them, "to unburden the innocent looks,
to free them from the so called books,
to hear their crushed up cries,
and to release them from the grown-ups' "mind-forged ties."

A child's call can be understood
when he says, "I don't want to grow up."
Not 'cause he is afraid of the load given by you,
But, afraid of becoming, "Another you."



# ఋతుపవనాలు

**Sk. Mahammad Rafi,**
**Lecturer in History,**

**Govt. College for Women (A), Guntur.**

రోహిణి కార్తె పూర్తయి, మృగశిర కార్తె ప్రారంభమయిన ఎనిమిది రోజులకి, ఒక రోజు పొద్దు పొద్దున్నే ఆకాశం నల్లటి మబ్బులతో నిండి ఉంది. ఎప్పటిలాగే నేను ఆఫీసుకి వెళ్ళడానికి తయారవుతూ, దీనిని గమనించాను. ఇదిగో వర్షం వచ్చేటట్లుగా ఉంది. లేవండి.... లేవండి అంటూ పిల్లలను, మా ఆవిడను ఒకరకంగా బలవంతంగా నిద్రనుండి లేపేశాను.

కాలకృత్యాలు తీర్చుకొని ఆఫీసుకి సిద్ధమయ్యే సమయానికి తొలకరి వర్షపు చినుకులు నేలను తాకుతున్నాయి. ఫలితంగా మట్టివాసన ప్రారంభమయింది. నదులు సముద్రుడిలో సంగమించి శాంతించి నట్లు, భూమి పై పడిన చినుకులు సృష్టి కొరకు సంగమిస్తున్నాయా? అనిపించింది.

ఎలాగోలా వర్షంలో తడుస్తూనే ఆఫీసుకి చేరుకున్నాను. దారి వెంబడి ఎవరి ముఖం చూసినా ఒక లాంటి సంతోషం. ఎందుకంటే చాలా రోజుల తరువాత వర్షం కురుస్తోంది. జీవితంలో ఏదయినా సరే, దొరకక దొరకక దొరికిందనుకోండి! ఎంత సంతోషమో? ఈ సంతోషాన్ని కోట్ల రూపాయల్లో కొలవలేం.

సరే ఎప్పటిలానే ఆఫీసులో ఫైళ్ళ క్లియరెన్స్లో పడి పోయాను. ఈ లోగా సెల్ మోగింది అది నా మేనల్లుడి భార్య చేసిన ఫోను. ఎందుకో అన్యమనస్కంగానే ఫోను ఎత్తాను. అటునుంచి ఏడుస్తోన్న శబ్దం వినిపిస్తోంది. కంగారు పడ్డాను. ఏమ్మా? ఏమయింది? ఎందుకు బాధపడుతున్నావు? అని ఆ అమ్మాయిని అడిగాను. వరసకు నేను చిన్నాన అవుతాను కాబట్టి ఆ అమ్మాయి తన బాధనంతా నాతో వెళ్ళబోసుకుంది.

“మీ మేనల్లుడు నాతో మాట్లాడటంలేదు. వాళ్ళమ్మ వద్దే ఉంటున్నాడు. నన్ను పుట్టింటిలో వదిలేసి ఐదు నెలలయింది. ఎన్ని సార్లు ఫోన్ చేసినా ఎత్తనే ఎత్తడు. ఎత్తినా తిట్టి పోస్తాడు. పాపం పాప 'మమ్మీ'..... 'డాడీ' ఎప్పుడొస్తారు? అని అడుగుతోంది. నిన్న పెద్ద

గొడవ అయింది. ఆ గోడవల 'మ్యాటర్' విడాకుల వరకు వెళ్ళింది. మీ మేనల్లుడు నాకు విడాకులు ఇస్తారట! చిన్నాన... నేనేం తప్పు చేశాను. నేను అడిగేది రోజుకు ఒక్క...... ఒక్క పదిహేను నిమిషాలు నాతో ప్రేమగా మాట్లాడితే చాలు! పాప యోగక్షేమాలు అడిగితే చాలు. ఒక వేళ నా పై ప్రేమ లేకపోతే రోజుకి ఒక పదిహేను నిమిషాలు నాతో ప్రేమ ఉన్నట్లయినా నటించమనండి చిన్నాన్నా.....ప్లీజ్ ....." అని కన్నీటి పర్యంతమైంది.

ఇదీ ఆ అమ్మాయి వేదన. ఇది విన్న నాకు గుండెపగిలింది. "అవునా! ఇలా జరుగుతుందా? అయితే మా మేనల్లుడికి క్లాసు పీకాలనిపించింది. పొద్దున్నుంచీ ఆకాశం గర్జిస్తూనే ఉంది. కురుస్తున్న వర్షం ఆ అమ్మాయి కన్నీటి వర్షంలా నాకని పించింది. నిజానికి ఆ అమ్మాయికి తల్లి లేదు. చిన్నపుడే 'కాన్సర్' తో చనిపోయింది. తండ్రి అన్నీ తానే అయి పెంచి 'బి.టెక్' వరకు చదివించాడు. ఎంత పెంచినా తల్లి లేని లోటు ఎవరు తీరుస్తారు? ఒక రకంగా ఆ అమ్మాయి, తల్లి ప్రేమను నోచుకోని అభాగ్యురాలు. కనక ఆ అమ్మాయి తండ్రి అనేక సంబంధాలు వెదికీ వెదికీ చివరకు తన బిడ్డను మా మేనల్లుడి చేతిలో పెట్టాడు. పెడుతూ ఇలా అన్నాడు. "బాబు తను తల్లి లేని పిల్ల, తల్లి ప్రేమ ఎలా ఉంటుందా? తనకు తెలియదు.. ఇక నుంచి నువ్వే తల్లయినా? తండ్రయినా? భర్తయినా?" అంటూ బోరున విలపించాడు. ఈ సంఘటనకు ప్రత్యక్ష సాక్షి అయిన నాకూ అప్రయత్నంగా కన్నీళ్ళు వచ్చాయి. అలా తను మా మేనల్లుడి జీవితంలోకి ప్రవేశించింది.

కాలక్రమంలో మూడేళ్ల క్రితం వాడికి పాప పుట్టింది. నేను ఆ పాపకు 'గుమ్మడి' అని పేరు పెట్టాను. కొన్నాళ్ళు సాఫీగా సాగిన వారి సంసార ప్రయాణం క్రమేపి గతుకుల్లో పడింది. మళ్లీ వారి సంసార ప్రయాణాన్ని 'సాఫీ' గా రోడ్డెక్కించాలంటే ఏం చేయాలి? ఇద్దరిని కూర్చోబెట్టి మాట్లాడాలా? లేదా ఒకసారి ఊరెళ్ళిరావాలా ? ఇలా ఆలోచిస్తూ ఉండి పోయాను.

ఈ లోగా మా ఆవిడ నుండి ఫోను. "ఏమండీ! జాగ్రత్తగా ఆఫీసుకు చేరుకున్నారా? ఇటు పక్క భారీ వర్షం కురుస్తోంది. మీరు జాగర్తే కదా? అంటూ గడ గడా ఫోనులో మాట్లాడుతుంటే, ఒక్క సారిగా కోపం వచ్చింది. "ఏమే నీదుంపతెగ, జగర్తగా ఆఫీసుకి చేరుకుంటేనే కదా! నీతో మాట్లాడుతుంది....పెట్టేయ్ ఫోను అని కసురుకున్నాను. "మీరెప్పుడూ అంతే... పెళ్ళయినప్పటి నుంచి చూస్తున్నాను. ప్రేమ చూపరు, ప్రేమగా మాట్లాడరు, నేనంటే నిర్లక్ష్యం సరే లేండి! సాయంత్రం జగర్తగా రండి" అంది మా ఆవిడ.

అరె! సరిగ్గా ఇవే మాటలు నా మేనల్లుడి భార్య నాకు చెప్పింది. అక్షరాలా సరిగ్గా ఇవే మాటలు. నేను కూడా మా మేనల్లుడిలాగా సంసారాన్ని నిర్లక్ష్యం చేస్తున్నానా? నిజాయితీగా నేను నా భార్యను ప్రేమిస్తున్నానా ? నటిస్తున్నానా? అనుకుంటూ నాకు నేనే 'ఎక్సరే' తీసుకోవడం ప్రారంభించాను. మేనల్లుడి సంగతి తరువాత ముందు నా భార్యతో నేను ఎలా ఉంటున్నాను? తను నా పట్ల చూపే ప్రేములో సగం.....కనీసం పావు వంతయినా నేను తనపై చూపిస్తున్నానా? అనే అనుమానం నాలో మొదలయింది. నా మేనల్లుడి భార్య మనసు విప్పి తన బాధను నాతో పంచుకుంది. మరి నా భార్య తను పడుతున్న బాధను మూగగా అనుభవిస్తుందా? లేక ఎవరికైనా చెప్పుకుంటుందా? ఒక వేళ చెప్పుకుంటుంటే పరువు పోదూ ? 'టెన్షన్' మొదలయింది.

నిజానికి నా శ్రీమతి 'ఇంట్రోవర్టు' దాదాపుగా బయటకేదీ చెప్పదు. ఒక వేళ నేను కోపంలో తనను ఏదన్నా అన్నా తిరిగి ఒక్క మాట కూడా అనదు. "ఏదయినా? అను... ఏదో ఒకటి అను.... అని రెట్టించినా...... తను మౌనాన్ని ఆశ్రయిస్తుంది. నా కోపం చల్లారిన తరువాత అవును కదా! నిజం ! ఆమె మాట్లాడకుండా ఉంటేనే మంచిదయింది....లేక పోతేనా? నా కోపానికి మా ఇంట్లో మూడో ప్రపంచయుద్ధం జరిగేది, అన్న భయం కూడా నాలో ఉంది.

ప్రతిరోజూ నేను ఆఫీసు నుండి ఇంటికి వెళ్ళి తలుపుతట్టగానే మంచి నీటి గ్లాసుతో 'రెడీ' గా ఉంటుంది ఆఫీస్ 'టెన్షన్ల' వల్ల, నేనేనాడు ఆ గ్లాసుని తీసుకొని తాగింది లేదు, పైగా తిట్టి పోశాను.

"ఏమండీ.....ఏమండీ..... మీకిష్టమయిన నల్లరంగు 'టీషర్ట్' కొన్నాను. బాగుందా?" అని అడిగితే, బాగుందనాలి ! కానీ నేను చూసిన వెంటనే 'దీని రేటెంత! రెండు వందలు ఎక్కువ పెట్టావు. కొనడం రాకపోతే మానేయాలి. ఇలా డబ్బులు నష్టం చేయవద్దు' అని కసరి కొట్టడం నాకలవాటే. మగాడు పది చోట్ల తిరుగుతాడు. అతనికి పది చోట్ల సంతోషాలుంటాయి. కానీ ఇంటిమనిషికి పెనిమిటి, పిల్లలు సంతోషంగా ఉంటే చాలు. వాళ్ళ సంతోషమే ఆమె సంతోషం.

మా ఆవిడ పట్ల నా ఆలోచనా ధోరణి మెల్లగా మారడాన్ని గమనిస్తున్నాను. దాదాపుగా ఆరు నెలల నుంచి చెబుతోంది! చేయి తిమ్మిరిగా ఉంటుంది.... ప్లీజ్..... ఆస్పత్రిలో

చూపియండి అని, కానీ నిర్లక్ష్యం చేస్తునే ఉన్నాను. నాకు చిన్న శారీరక సమస్య వచ్చినా లాక్కెళ్ళి మరీ హస్పిటల్ లో చూపిస్తుంది. రకరకాల ఎక్సరేలు తీయిస్తుంది. రాత్రి పగలూ సేవలు చేస్తుంది. ఏ జన్మలో భర్తలకు భార్యలను రక్షకులుగా ఉండే వరాన్ని ఆ దేవుడు కల్పించాడేమో? అనిపిస్తుంది.

ఆకాశంలో ఉండి ఉండీ పెద్ద మెరుపు మెరిసింది. ఆ మెరుపుకి భూమి కోటి కాంతులతో ప్రకాశించింది. ఆలోచనల్లో పడి ఏదో అలా మధ్యాహ్నభోజనం కానిచ్చేశాను. నా భార్య గురించి.... కాదు.... కాదు..... నా దేవత గురించి పెళ్ళయిన ఇరవై ఏళ్ళకు మొదటి సారిగా ఆలోచించడం మొదలు పెట్టాను. ఎంత విచిత్రం! ఒకే ఇంటి కప్పు కింద భార్య భర్తలుగా ఉంటూ కూడా భార్యకు ఏం కావాలి? అన్నది తెలుసుకోని మూర్ఖుడను అనిపించింది. అగ్గి పెట్టె లాంటి అపార్ట్ మెంట్స్ లో బతుకుతూ పేరుకే భార్యాభర్తలుగా బయటకు కనపడుతూ ప్రేమ పునాదులు లేని బంధాలను ఏమనాలి ?

'నో'! ఇలా జరగ డానికి వీల్లేదు. ముందుగా నా జీవితాన్ని మార్చుకొని, తరువాత నా మేనల్లుడి సంగతి చూద్దాం! నా భార్యకు నేను టన్నుల కొద్దీ ప్రేమ బాకీ పడి ఉన్నాను. ఆ బాకీ తీర్చాలి. ఆమె ప్రేమ అనంతం. ఆమె నాకు ప్రేమను ఇస్తూనే ఉంది. దానిని నేను తీసుకుంటూనే ఉన్నాను. ప్రతిఫలం గా నేను కోపాన్ని, నిర్లక్ష్యాన్ని, అశాంతిని ఆమెకిస్తున్నాను..... ఇలా నా ఆలోచనలు సాగిపోతూనే ఉన్నాయి.

సాయంత్రం నాలుగు గంటలయింది. ఆకాశం కొద్దిగా తెరపిన పడింది. స్కూళ్ళు వదిలేశారనుకుంటా.... చిన్న చిన్న పిల్లలు కాగితపు పడవలు చేసి నీళ్ళల్లో వదులుతూ సంతోషాన్ని అనుభవిస్తున్నారు. వేడి వేడిగా టీ తాగాను. మళ్లీ శ్రీమతి నుండి ఫోను."ఏమండి ......వచ్చేటపుడు, జాగర్తగా రండి 'మాస్ హోల్స్' తెరిచే ఉన్నాయట. టి.వి. లో చూపిస్తున్నారు. కాస్త చూసుకొని రండి. క్షేమంగా రండి" ఈ సారి ఆమె మాటలకు విసుక్కోలేదు. పైపెచ్చు కన్నీళ్ళు వచ్చాయి. జాగర్తగా రండి! అని ఆమె అన్నపుడు ఆమెలో నాకు మా అమ్మ కనిపించింది. నేను ఎప్పు డైనా 'టెన్షన్' లో ఉన్నప్పుడు ఆవిడ ఇచ్చిన బరోసాలో లో నాకు నాన్న కన్పిస్తున్నాడు. ఇవన్ని వదిలేసి, ఇరవై నాలుగు గంటలు ఆమెను తిడుతూ విసుక్కుంటూ ఇష్టమొచ్చినట్లు ప్రవర్తించినా కూడా ఆ దేవతా మూర్తి కరుణిస్తోందే

**తప్పు, కాటువేయదు. ఎంత సేపూ నా పిల్లలూ, నా భర్త అంటూ ఫినిక్స్ పక్షిలా ఎగరడం తప్ప తనకేమి తెలియదు.**

**స్త్రీ తన జీవితంలో రెండే రెండు సార్లు అపరిమిత సంతోషాన్ని అనుభవిస్తోందట. ఒకటి, భర్త చూపించే అపరిమిత ప్రేమకు రెండు నవమాసాలు మోసి బిడ్డను కని, ఆబిడ్డను తన పొత్తిళ్ళ పెట్టుకొని చూసే చూపులోని సంతోషం ఈ రెండు సంతోషాలకు దేవతలు సైతం ఈర్ష్య పడతారట!**

**సాయంత్రం ఐదు గంటలయింది. ఆఫీసు పనిని ముగించుకున్నాను. ఋతుపవనాలు బలంగా ఉన్నాయి. ఈ రాత్రికి భారీవర్షాలు కురుస్తాయని. 'యూట్యూబ్' లో వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఆకాశంలోంచి ఒక్కక్కటి వర్షపు చినుకులు సన్నగా నేలరాలు తున్నాయి. ఇంటికి బయలు దేరాను... ఎందుకో ఈ రోజు కొత్తగా ఉంది. మన కోసం ఒకరు ఎదురుచూస్తుంటారు. అనే 'ఫీలింగ్' వెయ్యి ఏనుగుల బలాన్నిస్తుంది. ఎందుకో అతి త్వరగా నా శ్రీమతిని చూడాలనిపిస్తుంది. రోజూ చూస్తూనే ఉన్నాను. కానీ ఈ రోజు నాకు జ్ఞానోదయం అయిన రోజు, బుద్ధుడికి బోధి వృక్షం కింద జ్ఞానోదయం అయినట్లు, నాకు నా మేనల్లుడి భార్య ఫోన్ ద్వారా జ్ఞానోదయం అయింది. నిజానికి "జ్ఞానోదయం అంటే సంసారాన్ని నడి రోడ్డున వదిలేసి లోక కల్యాణం కొరకు రోడ్ల వెంబడి వెళ్ళడం కాదు, నీ కొరకు నిన్ను నమ్ముకున్నవారిని ఆవగింజంతయినా సంతోషపెడితే అదే జ్ఞానం. అదే నూతన ఉదయం. వెరశి జ్ఞానోదయం".**

**మోటారుబండి చక్రాలు ఇంటివైపు పరుగెడుతున్నాయి. వర్షం క్రమేపి ఎక్కువవుతోంది చినుకులు బలంగా తాకుతున్నాయి. బండి వేగం పెంచాను. ఋతుపవనాలనేవి ప్రకృతికే కాదు, మనిషి జీవితానికి కూడా కావాలి. కురుస్తోన్న ఈ తొలకరి వర్షంలో నా శ్రీమతిని ఎత్తుకొని, హత్తుకోవాలని నా నిజమయిన ప్రేమను ఆమెకు తొలి సారిగా చూపాలని పరుగెత్తుతున్నాను. నాతో పాటుగా ఈ విషయం నిజం అని నా శ్రీమతికి చెప్పడానికి తోలకరి వర్షం కూడా తోడుగా వస్తుంది.**

## రసోల్లాస ఝురులు – "ఇలా రువ్వుదామా రంగులు"

జి.వి.యస్. ప్రణయిని దేవి

కంప్యుటర్ సైన్స్ అధ్యాపకురాలు

ప్రభుత్వ మహిళా కళాశాల, గుంటూరు

కవిత్వం మనిషి కంటికి కనిపించని లోకాన్ని పరిచయం చేస్తుంది.. అద్వితీయమైన అనుభూతిని ఇస్తుంది. భావానికి భాష తోడైతే కవితలా మారుతుంది. కవి మనోఘర్షణని, అలజడిని పాఠకులకి నేరుగా చేరవేస్తుంది. అలాంటి కవితల్లో డా. విజయ్ కోగంటి గారు రాసిన "ఇలా రువ్వుదామా రంగులు" కవితా సంపుటి నాకు ఎప్పుడూ ప్రత్యేకమే....

అందులోని ప్రతీ కవితా ఒక ముత్యాల సరం .. దేనికదే సాటి .. నాకు బాగా నచ్చిన కొన్ని కవితా పంక్తులు రసహృదయులకోసం ప్రస్తావిస్తాను.

- పరిమళించడం ఓ అనుభవం ! అనుక్షణం క్షణ క్షణమై పరవశించడం ఒక వరం *
- 'ఓ ఆత్మీయమైన మాట కన్నా మన దాహం తీర్చ గల తీయని సంద్రాలెక్కడున్నాయి నేస్తం?'

అంటూ స్వార్థం లేని స్వచ్ఛమైన పలకరింపు విలువను ఎంత అందంగా చెప్పారో

- 'మనసు కురిసే మాటల వర్షం లో తడిసి ఎన్నాళ్ళయింది చెప్పు' అంటూ మనతో మనం మాట్లాడుకోడానికి కాసింత విరామం ప్రకటించమని చెప్పే తీరు మహా గొప్పగా ఉంది ..

కవిత్వం అంటే మనో సంఘర్షణ, ప్రకృతి ఆరాధన మాత్రమే కాదు .. మనిషిని మునుముందుకు నడిపించడం, మనసులోని చైతన్యాన్ని కదిలించడం కూడా..!! అభ్యుదయ కవిత్వం లోని కొత్త పుంతలన్నీ మనిషిని కార్యోన్ముఖులని చేయడం కోసమే.

విజయ్ గారి కవితలలో కుడా ఈ అభ్యుదయ భావాలూ కనిపిస్తాయి .. ఈ నిస్సత్తువ ప్రపంచం లో .. ఎస్కేపిజం ముసుగులో జీవితాన్ని ఈదుతున్న ప్రతి ఒక్కరిని కదిలించే అక్షరాలు ఇవి.. స్ఫూర్తి నింపే వాక్యాలు ఇవి.

- ❖ "ఎన్నాళ్లిలా ఒక భ్రమ ని దాటి మరొక భ్రమ లోకి ఈ సంక్రమణం .. దాటాల్సిన కర్తవ్యాలు ఉన్నాయి .."
- ❖ అడవిని సృష్టించింది మనమే కదా అంధకారాన్ని చీల్చాసింది కూడా మనమే ..
- ❖ రేపటికి వాడినా సరే .. ఆశల తోరణం కట్టి చూద్దాం
- ❖ జ్వలించడం ఒక పోరాటం, ఒక రూపాంతరం , జ్వలిద్దామా ...!?

కొన్ని కవితలు అయితే పండుగలకు కొత్త భాష్యం చెప్పాయి .

- హోలీ : "రంగులు మారడమే లక్ష్యమైన దాని కన్నా ఈ రంగులు పోసుకోవడం తప్పేమి కాదు".. అని మనిషి రంగులు మార్చే ఊసరవెల్లి తత్వాన్ని ఎండగడుతూనే

  "దుర్మార్గపు గుండెలవిసేలా అజ్ఞాన రంగు వెలిసి రూపు మారిందాకా రువ్వుదామా రంగులు? ప్రతీ ఘడియ కల్తీ లేని సంతోషపు రంగులు" .. అంటూ రంగుల పండుగ కి సరికొత్త కోణాన్ని ఆవిష్కరించారు.

- అంతా కొత్తగా - ఉగాది కవిత :

  *ముఖం తేరిపార చూసుకొని మనసులు విప్పి కుప్ప పోసినప్పుడే కదా పండుగ *

  *ఎప్పుడూ ఉండే పులుపు మాటలూ, చెడు గుర్తులు ఉంటూనే ఉన్న ఇప్పుడైనా కొంచెం తియ్యదనాన్ని కలిపి చూద్దాం* అంటూ .. పండుగ రుచుల గురించి చెప్తునే మానసిక వికాసాన్ని కలిగించేలా రాసిన ఈ మాటలు పండుగ కి అసలైన అర్థం ఇదేనేమో అనిపిస్తుంది.

- **దీపావళి : వెలుగు పువ్వు తొడిగిన మాట పండుగ రాకున్న ప్రతీ రోజునూ దీపావళి చేస్తుంది** అంటూ మనిషిలోని ఆశ , సంతోషం యొక్క వెలుగే దీపావళి అని చెప్పకనే చెప్పారు.

- **ఒక ఒక జ్ఞాపకాల జీవ నది కవిత లో**

  ***వాగై వంకై ఆరాటమై ఆవేగమై ముంచెత్తుతూ సుఖ శిఖరాల పైనుండి జలపాతాల హోరై ..***

  ఈ పదాలు చదువుతుంటే అచ్చం ఒక నది ఒడిదుడుకులను తలపిస్తుంది

- **నా చిట్టి తల్లి కవిత** కూతురిని కన్న ప్రతీ తండ్రి మనసుకి అద్దం పడుతుంది.. ఆ కవిత చదవడం పూర్తయ్యేసరికి నా కనుల కొలుకుల్లో నీళ్ళు సూడులు తిరిగాయి. ఎంతైనా నేను ఒక తండ్రి కి కూతురినే కదా.. నాన్న మనసెంటో మరొక్కసారి అర్థమై మనసు ఆర్ద్ర మైంది.

- **నా హం త్వమేవ !** కవితలో ప్రకృతి లోని ఋతువుల అందాలని ప్రస్తావిస్తూనే మనిషి లోని వికృత ఋతువులను గూర్చి ఉద్గాటించారు.

ఇలా ఒక్కో కవితలో ఒక్కో విశిష్టత.. తెలుగు భాష ప్రేమికులు , కవితలను ఇష్టపడేవారి అందరి దగ్గర ఉండాల్సిన పుస్తకం. కవితా లోకం లో విహరింపచేసే ఒక పుస్తకాన్ని అందరికీ అందించినందుకు చేసిన విజయ్ కోగంటి గారికి ప్రత్యేక ధన్యవాదాలు.



# A HYMN TO OUR ALMA MATER

**MRS T.PRANAYAJA**
**Lecturer in English,**
**Govt. College for Women(A), Guntur.**

Lush green lawns and manicured gardens

The sun sees nothing finer in his course

Than this temple of learning

On the plains of plenitude of Guntur

In the serene ambience on the fringe

Of a premier city of pristine glory

A hoary city, where many moons ago

Wild beasts and doleful creatures

Wolves and jackals lied there

In thorns and thistles

Now blossomed into full glory

With its meteoric rise to be

The beauty of the Indian pride

This bower of covetous gnosis

Takes one back to times

Making one's life moment

A treasured one

How blessed are the graduands

Of this titanic Almamater

For the streams of wisdom they pant

To soak their parched throats

In the gracious presence of

Our head-honchos and her dream team

Brave lives are these varsity dons

Glorious chapters of selfless service

That battle every moment to spread smiles in students

With their exemplary devotion to duty

Quintessential visionaries are there beyond

Caste,creed and community

Who recorded reverberating victories

By skippering  this hall of ivy

To surmount the summit of success



# I WILL BLOOM

**Dr. Anitha Pulagara**
**MA; PGDTE; MPhil; P.hd (EFLU); SET; NET**
**Lecturer in English**
**Govt College for Women (A), Guntur**

I will bloom
With roots of faith and love
With the trunk of confidence
With branches of bravery
With the canopy of kindness
To offer a cool shade of compassion
To the tired in the Journey of life.

I will bloom
With blossoms of happiness
With exciting colors of hope
With a symbol of grace,
To spread the fragrance of wisdom
And the message of silence.

I will bloom
With the garden of life
With fruits of generosity
With seeds of purpose and meaning
To nourish men and women with knowledge.



# బంగారు పంజరం

సుష్మలత,

I B. Sc (MSCS).

పూర్వకాలంలో ఒక మహారాజు ఉండేవాడు. ఆ రాజు పేరు భానుడు. ఆయన రాజులలో శ్రేష్ఠుడు, ఆయన రాజ్యాన్ని, రాజ్యంలోని ప్రజల్ని చాలా చక్కగా చూసుకున్నాడు. ఆయనకు జంతువులను, పక్షులను పెంచుకోవడం అంటే చాలా ఇష్టం. అందుకే ఆయన తన రాజ్యంలో జంతువులు మరియు పక్షుల గురించి శ్రద్ధ తీసుకొని రక్షణ శిబిరాలు కట్టించారు. అయితే ఆ రాజు మంచి వాడె కానీ, ఆయన తనకు నచ్చిన పక్షులను పంజరంలో బంధించి, తన మందిరంలో ఉంచుకుంటాడు. అలా ఎన్నో రకరకాల పక్షులను బంధించాడు.

భానుడు రాజు కావడం వల్ల ఆ పక్షుల్ని "బంగారు పంజరంలో" బంధించి వాటికి కావాల్సిన ఆహార పదార్థాలు అన్ని అందించేవాడు. వాటికి కావాల్సినవన్నీ చేసేవాడు. కానీ అవి ఆ పంజరం నుంచి బయటికి రానిచ్చేవాడు కాదు. ఒక్కసారి ఆ రాజుకు నచ్చిన పక్షులు ఇక బంగారు పంజరానికి అంకితం. రాజు తమ స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నాడని ఆ పంజరంలో ఉన్న పక్షులు చాలా చాలా బాధపడ్డాయి. కానీ ఆ విషయం రాజు పట్టించుకునే వాడు కాదు. కేవలం వాటిని చూసి సంతోషించేవాడు. వాటి బాధ రాజుకి అర్థం అయ్యేది కాదు. అలా ఆ పక్షులు ఎంతో బాధ అనుభవించాయి.

అయితే ఆ రాజు రాజ్యం మీదకి యుద్ధం ప్రకటించి- వేరొక రాజు ఆ రాజ్యాన్ని ఆక్రమించాడు. అలాగే ఆ భానుడిని "బంధించారు". ఆయన్ని చెరసాలలో వేశారు, బానుడు కొంతకాలం చెరసాలలోనే ఉన్నాడు. ఆయన ఎంతో 'ఆవేదనకు గురయ్యాడు' అప్పుడే ఆయనకు అర్థమైంది, తను ఎన్నో పక్షులనే బంధించి పంజరంలో పెట్టాను అందుచేతనే ఆయనకు ఈ చెరసాల లో బంధించబడి ఉండాల్సి వచ్చింది అని అర్థమైంది. అందుకే ఎప్పుడూ "మన ఆనందం కోసం వేరొక ప్రాణికి కష్టం కలిగించకూడదు" అని ఆయనకు

**అర్థమైంది. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగింది. బానుడు తర్వాత చాలా బాధపడ్డాడు, నేను ఆనాడు ఆ పక్షుల్ని బంధించి చాలా తప్పు చేశాను అని అప్పుడు ఒక మాట తన మనసులో అనుకున్నాడు. "తెలిసి చేసిన తెలియక చేసిన మన ఆనందం కోసం వేరే వాళ్ళని ఏడిపించడం తప్పు".**

**"కాబట్టి మనమందరం ఇతరులను బాధించి మన సంతోషపడాలి అనుకోకూడదు అనే విషయం నాకు అర్థమైంది".**



# ఆశయం

శ్రీవాణి,

I B.Com (CA).

ఒక డిగ్రీ కాలేజీలో ఎందరో విద్యార్థులు విద్యార్థినిలు చదువుతున్నారు అందులో రమేష్ అని పేద విద్యార్థి చదువుతున్నాడు 'స్కాలర్షిప్' లతో అతను చదువును ముందుకు సాగిస్తున్నాడు. డబ్బులు సరిపోక ఒక రెస్టారెంట్ లో పనిచేస్తున్నాడు. అతనికి చదువు అంటే చాలా ఇష్టం. ఉదయం కాలేజీకి వెళ్తూ రాత్రిపూట రెస్టారెంట్లో పని చేసుకుంటూ చదువుకుంటున్నాడు

అయితే ఒకసారి ఒక అమ్మాయి అతనిని చూసి నవ్వింది. అలా ఇంకో రోజు కూడా చూసి నవ్వింది. అలా మరో రోజు చూస్తూ హాయ్ అని చెప్పేది అతను కూడా అలా తనను చూస్తూ ఉండేవాడు అతనికి తనకు తెలియకుండానే ఆమె కళ్ళల్లో ఏదో అయస్కాంతంలాంటి ఆకర్షణ అనిపించేది ఏదో తెలియని బంధం లా అనిపించేది ఇలా అనుకుంటున్న సమయంలో ఆ అమ్మాయి న్యూ ఇయర్ రోజు ఒక 'గిఫ్ట్' పంపిస్తుంది. అది చూడగానే ఆ అబ్బాయి చాలా సంతోషపడి ఎంతో ప్రేమతో దాన్ని తీసుకొని చాలా భద్రంగా దాచుకుంటాడు. అదే రోజు సాయంత్రం ఆ అమ్మాయి తన తన ఫ్యామిలీ మెంబర్స్ తో కలిసి ఒక రెస్టారెంట్ కి డిన్నర్ కి వస్తారు అసలు విషయం ఏంటంటే వాళ్ళు కూర్చున్న టేబుల్ కి సప్లయర్ రమేష్.

అయితే తర్వాత రోజు రాత్రి ఆ అమ్మాయి వాళ్ళ తమ్ముడు రమేష్ వాళ్ళ రూముకి వెళ్లి మా అక్క మీకు ఒక గిఫ్ట్ ఇచ్చింది అంట కదా దానిని తిరిగి ఇచ్చేయమంది అని చెప్పి తీసుకెళ్లిపోయాడు. ఆ గిఫ్ట్ తిరిగి ఇచ్చేటప్పుడు అతను చాలా బాధపడ్డాడు చాలా నిత్సాహంగా అనిపించింది. ఈ సంఘటనతో రమేష్ చాలా బాధ పడ్డాడు. డబ్బు, చదువు లేనిదే సమాజంలో గుర్తింపు ఉండదని గ్రహించాడు. అపజయాన్ని తలచుకొని కుంగిపోలేదు.

పట్టుదలగా చదివాడు. ఒక్కొక్క మెట్టూ ఎక్కుతూ ఉన్నతంగా ఎదిగాడు. పారిశ్రామిక వేత్తగా మంచి గుర్తింపు పొందాడు.

ఆరోజు తను చేస్తున్న పనిని చూసింది  కానీ తను చదువుతున్న డిగ్రీలు చూడలేకపోయింది అతని పేదరికం చూసింది కానీ అతని మనసులోని ఆశయాలను చూడలేకపోయింది ఇప్పుడు అతను తలుచుకుంటే అలాంటి రెస్టారెంట్లు సొంతంగా పెట్టగలడు.  ఆ అమ్మాయి ఊహించలేనంత స్థాయికి ఎదిగాడు రమేష్.

ఇదంతా ఎందుకు చెప్తున్నాను అంటే ఏదైనా నిర్ణయం తీసుకునేటప్పుడు ఒకటికి వందసార్లు ఆలోచించే తీసుకోవాలి కానీ ప్రేమ బంధం స్నేహబంధం కులం మతం పేదరికం చూసి వారితో ఆడుకోకూడదు హేళన చేయకూడదు నిజమైన ప్రేమకి స్నేహానికి ఇలాంటి కులమత విభేదాలు చిన్న పెద్ద తేడాలు పేద ధనిక లోపాలు ఉండకూడదు వీటిని గురించి పెద్దలే పిల్లలకు చెప్పి నేర్పించాలి.



# విజయ తీరాలు

కె. లక్ష్మి
I B.A (SHT)

ప్రతీ మలుపు గమ్యం కాదు

ప్రతీ గమ్యం మనం చేరవలసిన చోటు కాదు

దాని ముగింపు ఎక్కడి వరకో....?

ఎవరూ చెప్పలేనిదే జీవిత ప్రయాణం.

ఆ ప్రయాణం ఫలవంతం కావాలి అంటే

సరైన మార్గం చాలా ముఖ్యం

నీవు పయనించే మార్గంలో

సవాళ్ళు అనే ముళ్ళు బాధిస్తూనే ఉంటాయి

సమస్యల సుడిగుండాలు  వేధిస్తూనే ఉంటాయి

అన్నింటినీ అధిగమించి ముందుకు నడిస్తేనే.....

విజయం నీ స్వంతం అవుతుంది నేస్తం.



# స్నేహం.....

**Ch. Sudha,**

**II B.A (HEP).**

**వీచే గాలిలో......**

**కురిసే చినుకులో.....**

**తడిపే నీటి చుక్కలో.....**

**చిగురించే ఆకులో.....**

**కదిలే మబ్బులో.....**

**ఎగసే అలలో.....**

**ఇలా ప్రతి అణువులో నువ్వు, నీ చిరునవ్వు నాకు గుర్తుకొస్తుంది.......**

**నీకై వేచిన నిరీక్షణ......**

**నీకై చేసిన అన్వేషణ.....**

**నా కనులు చేసే నీ ఆరాధన...**

**నా పెదవులు చేసే నీ నామస్మరణ......**

**దేవుడు ఇచ్చిన గొప్ప వరం.... నాకు నీ స్నేహం.....**

**మరువ లేనిది నీ రూపం....**

**మరపు రానిది నీ జ్ఞాపకం.....**

**అడిగింది మన పరిచయం....**

**నీతో నా పరిణయం.....**

**చేయి చేయి కలుపుదాం.....**

**ఒక్కటిగా కలిసి ఉందాం......**

**నీ అడుగులో అడుగునై.........**

**నీ వేలు పట్టి జీవితాంతం నీ వెంట నడవాలి నేస్తం.......**

# నిన్ను నే చేరుకోగలనా !

**Shaik. Ruksana,**

**I B.A (PEP).**

**72078 25715 .**

**నువ్వంటే నాకు ఇష్టం**

**నీకు అర్థం కాదా నేస్తం**

**నిన్ను నే చేరుకోడానికి**

**ఈ తరుణికి తరుణం ఎప్పుడు వస్తుందో కదా!**

**అటొచ్చి, ఇటొచ్చి, ఎటోచ్చి**

**నీ ధ్యాసే కద నా శ్వాస !**

**నాకే ఎందుకో ఇలా**

**అప్పుడే అయిపోయింది ఈ కవిత అనుకోకు**

**నా ఊపిరి ఉన్నంత వరకు**

**రాస్తుంటాగా నీ కోసం.**

**అదే నా చింత, చింతనా ధోరణి.**

**నీ ఆలోచనే కదా ! నా ఆలోచనా**

**మన ఇద్దరి భావాలు భావనలకు**

**కాసింత భావుకతను జోడించాను అంతే**

**ఇప్పుడు ప్రకృతి ఎంతో అందంగా కనిపిస్తుంది.**

**నిన్ను నే చేరుకుంటానని**

**మనసులో ఏ మూలనో ఆశ**

**చేరుకుంటావులే అని , నా మనసు చెబుతుంది.**

**సమయం 9 గంటల 58 నిమిషాలు**

**కళ్ళు నిద్రలోకి జారుకుంటున్నాయి సంతృప్తిగా**

**కవితంటే ఏమో అనుకున్నావా ?**

**నాకూ వచ్చు సుమా !**

# శిల్పి

M. Kanaka Durga
I Bsc (MSCS)

రామాపురం అనే ఒక గ్రామంలో శివయ్య అనే శిల్పి నివసిస్తుండేవాడు. అతడు ఎన్నో బండ రాళ్ళను అపురూపమైన శిల్పాలుగా చెక్కాడు. అతని చేతిలో ఎంతటి బండరాయి అయినా ఉలి దెబ్బలు తిని అందమైన రూపాన్ని సంతరించుకుంటుంది. చూపరులకు కనివిందు చేస్తుంది.

ఒకనాడు శివయ్య శిల్పి అడవి మార్గంగుండా ప్రయాణిస్తూ ఉన్నాడు. అతడు అలా నడుస్తూ.. వెళుతూ ఉండగా అతనికి ఒక బండరాయి కనిపించింది. ఆ రాయిని చూడగానే శివయ్య ఈ రాయి చాలా బాగుంది, దీనితో ఒక మంచి శిల్పాన్ని చెక్కవచ్చు అనుకొని ఆ రాయిని తన ఇంటికి తీసుకొని వెళతాడు.

మర్నాడు ఉదయం తాను శిల్పం. చెక్కడానికి అనువుగా ఆ రాయిని రెండు ముక్కలుగా పగలగొడతాడు. వాటిలో ఒక రాయిని ఉలితో చెక్కుతుండగా ఆ రాయి నేను ఈ ఉలి దెబ్బలను తట్టుకోలేక పోతున్నాను దయచేసి నన్ను కొట్టకు అని శిల్పిని ప్రాధేయపడుతుంది. సరే అని, ఆ రాయిని వదిలేసి వేరే రాయిని చెక్కడం ప్రారంభించాడు శిల్పి. ఆ శిల్పి ఉలి దెబ్బలు తిన్న రాయి శిల్పి ప్రతిభా నైపుణ్యం చేత మంచి అందమైన దేవతా రూపాన్ని సంతరించుకుంటుంది. తరువాత ఆ విగ్రహాన్ని తీసుకెళ్లి గర్భ గుడిలో ప్రతిష్టిస్తారు. ఆ విగ్రహం పువ్వులతో అందరి భక్తుల పూజలు అందుకుంటుంది.

గుడి ఆవరణలో ఉలి దెబ్బలు తినలేని రాయిని కొబ్బరికాయలు కొట్టడానికి పెట్టారు. అప్పుడు ఉలి దెబ్బలకు ఓర్వలేని ఆ రాయి ఇప్పుడు గుడి బయట భక్తులందరి కొబ్బరికాయల దెబ్బలు తింటుంది.

బాల్యం దశనుండే మనం పెద్దవారు నేర్పిన నడవడికను అలవరచుకొని, ఉపాధ్యాయులు చెప్పిన విధంగా విద్యను అభ్యసించినట్లైతే మనకు మంచి భవిష్యత్తు ఉంటుంది. చిన్నారుల హృదయాలను సానపట్టి అందమైన శిల్పాలుగా తీర్చిదిద్దే ప్రక్రియలో ప్రధాన శిల్పి పాత్ర ఉపాధ్యాయులకే స్వంతం.

మనకు చదువు సంస్కారం నేర్పి మన అభ్యున్నతికి పాటుపడే గురువుల్ని మనం ఏ స్థాయి లో ఉన్నా ఎల్లప్పుడూ గౌరవిద్దాము.



# 'స్వేదం ఖరీదు.....?' - సమీక్ష

ఆలపాటి రేణుశ్రీ,

I B.com(C.A).

'స్వేదం ఖరీదు....?' కథా రచయిత  రెంటాల నాగేశ్వరరావు. వీరు గుంటూరు జిల్లా, రొంపిచర్ల మండలం, సంతగుడిపాడు గ్రామంలో, మార్చ్ 15, 1952 లో జన్మించారు. ఈయన జాతీయ కుష్టు నిర్మూలనా కార్యక్రమంలో అసిస్టెంట్ పారా మెడికల్ ఆఫీసరుగా పని చేశారు.  విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంచడానికి సైన్స్ ఫిక్షన్, కథలు, నవలలు రాయడమే కాకుండా, దక్షిణ ధృవ యాత్ర గురించి రాశారు. వీరి కథలు "తిలాదానం" అనే పేరుతో సంపుటిగా వెలువడ్డాయి. కదలకుండా చదివించే కథనం, స్పష్టమైన ఆలోచనలు నాగేశ్వరరావు గారి కథల్లో మనకు కనిపిస్తాయి. వీరు  జనవరి 3, 2008 న మరణించారు.

రెంటాల నాగేశ్వరరావు గారు 'స్వేదం ఖరీదు....?' అనే కథ లో రైతు యొక్క కష్టం, గురించి, వారు తమ పంటను అమ్ముకునేటప్పుడు దళారీలు చేసే మోసాల గురించి చెప్పారు. దళారీలు చేసే మోసం వల్ల రైతులు ఎలా నష్టపోతున్నారో వివరించారు. రైతు రాత్రి పగలు కష్టపడి చెమటోడ్చి పండించిన పంటకి సరైన ఖరీదు రావడం లేదని చెప్పడమే ఈ కథ ఉద్దేశం.

ఇందులో ప్రధాన పాత్ర శేషయ్య. టమాటా పంటను వేస్తాడు. పంట కోతకు వస్తుంది. వచ్చిన డబ్బుతో కూతురి పెళ్లి చేయాలని అతని ఆలోచన. పది సంవత్సరాల క్రితం  పది ఎకరాల ఆరుదళ్ళ నల్లరేగడికి ఆసామి శేషగిరిరావు.  పంట నష్టాలతో ప్రస్తుతం అది రెండు ఎకరాలకు చేరింది. దాంతో శేషయ్యగా మారాడు.

దళారి చిన వీరయ్య పదేళ్ల క్రితం చినవీరిగాడు. నెత్తిన కూరగాయల బుట్ట పెట్టుకొని ఇల్లిల్లూ తిరుగుతూ, కూరలు అమ్మేవాడు. సెంటు పొలమూ లేదు, ఉండడానికి గుడిసె కూడా లేదు. పొట్ట గడవడమే కష్టంగా ఉండేది. దళారీగా మారాక ఊరి మధ్యలో డాబా ఇల్లు, నాలుగు ఎకరాల మాగాణీ సంపాదించాడు.

చినవీరయ్య రైతులతో కిలో టమాటాకు  డబ్బై అయిదు పసలు ఇస్తానంటాడు. దళారి చిన వీరయ్య సహాయం అవసరం లేదని అన్న మరో రైతు ఆనందరావు సలహాతో,  చుట్టుపక్కల రైతులు పంటను

లారీలో వేసుకొని మార్కెట్ కు చేరుకుంటారు. వీరు వెళ్ళేముందు కిలో టమాటా ఎనిమిది రూపాయలు ఉంది. మార్కెట్ కు చేరుకున్నాక పది రూపాయలు అని తెలిసింది.

సంతోషించిన రైతులు బేరం మాట్లాడటానికి ఆనందరావును పంపిస్తారు. ఆనందరావు ఎంతకీ రాకపోయే సరికి మార్కెట్ వద్దకు చేరుకున్న శేషయ్య కు కిలో టమాటా పావలా అని వినిపిస్తుంది. అది విని నిర్ఘాంతపోతాడు శేషయ్య. ఇరవై పైసలకైతే తాను కొంటానంటాడు శేషయ్య. వద్దని సరుకంతా ఐపోయే వరకు చూస్తారు. అయినా రేటు పెరగదు. కొత్తగా వచ్చిన మూడు లారీలవాళ్ళు కిలో మూడు రూపాయలకు అమ్మామని చెబుతారు. సరే మూడు రూపాయలకే అమ్ముదామని బయలుదేరుతుంటే, మార్కెట్లో కిలో ఇరవై పైసలనే అంటున్నారు. ఇక టమాటాలు పాడైపోతుండటంతో అమ్మక తప్పలేదు. వారికి కనీసం లారీ బాడుగా ఖర్చు  కూడా రాలేదు. వీరు అమ్మి బయటకు వచ్చాక కిలో పన్నెండు రూపాయలకు వినియోగ దారులకు అమ్మడం చూసిన రైతు పరిస్థితిని మనం అర్థం చేసుకోవాల్సిందే. అది దళారీలు చేసిన మోసం. ఇదేమిటని ప్రశ్నించిన శేషయ్య తో చినవీరయ్య చిద్విలాసంగా నవ్వి, తమకూ లాభాలు రావాలి కదా అంటాడు.

దళారీలు రైతు పండించిన పంటను తక్కువ రేటుకు కొనుగోలు చేసి దానిని ఎక్కువ రేటుకు అమ్ముకుంటున్నారు. దీనివల్ల రైతులు మరియు వినియోగదారులు నష్టపోతున్నారు. మధ్యవర్తులైన దళారీలు మాత్రం ధనవంతులుగా మారిపోతున్నారు. దీనివల్ల రైతులకు సరైన ఆదాయం రాక, పెట్టిన ఖర్చులు, అప్పులు తీర్చలేక, వ్యవసాయమే జీవితంగా నమ్మిన రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

దీనిని పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం రైతు బజార్లను ఏర్పాటు చేసింది. దీనిలో దళారీల పాత్ర ఉండదు. రైతులు సరాసరిగా  వినియోగదారులకు తమ పంటను అమ్ముకోవచ్చు. దీనివల్ల రైతులు మరియు వినియోగదారులు ఇద్దరూ లాభపడతారు. రైతుకు సరైనా 'స్వేదం ఖరీదు' లభిస్తుంది. దీనివల్ల వినియోగ దారులు స్వచ్ఛమైన వ్యవసాయ ఉత్పత్తులు ప్రభుత్వం నిర్ణయించిన సరైన ధరలకే పొందవచ్చు. దీనివల్ల రైతు, వినియోగదారుడు ఇద్దరూ లాభపడతారు.



# బొబ్బిలి యుద్ధం

కె. సాయి సుధ,

I. B.SC (MPCS).

మా ఊరు విజయనగరం జిల్లాలోని బొబ్బిలి. మా ఊరికి ఒక చారిత్రక నేపధ్యం ఉంది. దానిని మీతో పెంచుకోవాలనుకుంటున్నాను. చిన్నప్పటినుండీ నేను బొబ్బిలి కథలు తాతయ్య, నానమ్మల ద్వారా వింటూ పెరిగాను. మా ఊరి పాఠశాలలో కూడా మా ఉపాధ్యాయులు సమయ, సంధర్భానుగుణంగా బొబ్బిలి యుద్ధాన్ని గురించి పౌరుషంగా చెప్పేవారు.

మాకు డిగ్రీ తెలుగు 'Syllabus' లో కొండవీడు పాఠము ఉంది. ఆ పాఠాన్ని వింటున్నంతసేపు నాకు మా బొబ్బిలి కథే గుర్తుకు వచ్చేది. అందుకే మీతో మా బొబ్బిలి వీరుల ప్రతాపాన్ని గూర్చి చెప్పాలనుకుంటున్నాను.

బొబ్బిలియుద్ధం ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో ఒక ప్రముఖ ఘట్టం. 1757 జనవరి 24 న బొబ్బిలి సంస్థాన సైన్యానికి మరియు ఫ్రెంచి, విజయనగర సంస్థాన సంయుక్త సైన్యానికీ మధ్య జరిగిన యుద్ధమే బొబ్బిలి యుద్ధంగా పేరుగాంచింది.

బొబ్బిలి రాజ్య స్థాపకుడు పెద్దా రాయుడు వెంకటగిరి రాజుల పదిహేనవ వారసుడు. అతడు బొబ్బిలి లో కోటను నిర్మించి దానికి పెద్దపులి (గ్రేట్ టైగర్) అని పేరు పెట్టాడు. పెద్దపులి కాస్తా సమయానుగుణంగా పెబ్బులి, బెబ్బులి గా మార్పు చెందింది. నీళ్ళు, కోడి పందాలు, కుస్తీ ప్రదర్శనలలో మెటిగా ఉన్న బొబ్బిలి వాసులంటే విజయనగర ప్రజలకు నచ్చేది కాదు. అందుకే కయ్యానికి కాలుదువ్వుకున్నారు. కానీ విజయం ఎప్పుడూ బొబ్బిలి వాసులదే.

1750 ప్రాంతంలో ఉత్తరాంధ్ర ప్రాంతం ఫ్రెంచి వారి ఆధీనంలో ఉండేది. దాంతో వారు ఆ ప్రాంతంలో శిస్తు వసూలు చేసేవారు. ఉత్తరాంధ్ర సంస్థానాధీశులలో ఫ్రెంచి వారి ఆజ్ఞను ధిక్కరించింది బొబ్బిలి సంస్థానాధీశులే. తమపై విదేశీయుల పెత్తనాన్ని వీరు అంగీకరించ లేదు. శిస్తు క్రమం తప్పకుండా చెల్లించేది విజయనగర రాజులు. దాంతో ఫ్రెంచివారు విజయనగర, బొబ్బిలి రాజ్యాల మధ్య ఉన్న వైరాన్ని తమకు అనుకూలంగా మలుచుకున్నారు. విజయనగర రాజును బొబ్బిలి రాజ్యం పైకి యుద్ధానికి ప్రేరేపించారు.

బొబ్బిలి యుద్ధ సమయంలో బొబ్బిలి రాజు పేరు రాజా గోపాలకృష్ణ రంగారావు. విజయనగర రాజు పేరు పూసపాటి పెద విజయరామరాజు. వీరిద్దరి మద్య పచ్చగడ్డి వేస్తే భగ్గు మనేంత శతృత్వం ఉండేది. బొబ్బిలి రాజును ఓడించడం తనవల్ల కాదని భావించిన విజయరామరాజు ఫ్రెంచ్ సైనిక అధికారి బుస్సీ తో చేతులు కలిపి బొబ్బిలి పై దాడి చేశాడు. ఎందరో వీరుల్ని హతమారుస్తాడు. తమ మాన ప్రాణాలను రక్షించుకోవడానికి రాణీ మల్లమ్మతో సహా అంతఃపుర స్త్రీలు అందరూ ఆత్మాహుతి చేసుకుంటారు. కేవలం ఆ శవాల గుట్టల మద్య బతికి ఉన్నది గోపాలకృష్ణ రంగారావు, మల్లమ్మల చిన్నారి పుత్రుడు రంగారావు మాత్రమే. ఈ ఘట్టం ఎందరినో కలిచివేసింది.

బొబ్బిలి రాజు రాజా గోపాలకృష్ణ రంగారావు భార్య రాణీ మల్లమ్మ. ఈమె రాజాం సంస్థానాధీశుడు తాండ్ర పాపారాయుడు కి సోదరి. తన అక్కా బావల విషయం తెలిసి వారి మరణానికి కారణమైన విజయరామరాజు ను చంపేస్తానని ప్రతీన బూనుతాడు. మూడవ రోజు రాత్రి తాండ్ర పాపారాయుడు విజయరామ రాజు ను చంపేస్తాడు. తన పగ తీరిందని పులిలా గర్జిస్తాడు. బొబ్బిలి పులి గా ప్రజల చేత కొనియాడబడతాడు. మహా వీరునిగా చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోయాడు. పసివాడైన తన మేనల్లునికే బొబ్బిలి రాజుగా పట్టం కడతాడు.

కేవలం ఒక్కరోజులోనే ముగిసిన ఈ యుద్ధం, వేల సంవత్సరాలు గడిచినా ఇంకా ఆ వీరుల చరిత్రలు ప్రజల నోళ్లలో నానుతూనే ఉన్నాయి. బుర్రకథలుగా ఊరూరా ప్రచారం ఆయాయి. కొత్త తరానికి కూడా ఆసక్తిని కలిగిస్తూనే ఉన్నాయి.



# పచ్చని చెట్లు – ప్రగతికి మెట్లు

**B. Devi Sri,**
**I B.Sc (MSCS).**

మహేంద్రపురం అనే ఒక చిన్న అందమైన గ్రామంలో విష్ణు అనే బాలుడు అతని అమ్మా, నాన్నలతో కలిసి. నివాసం ఉండేవాడు. అతని ఊరు ఎంతో అందంగా కన్నులకు చూసినంత మేరకు పచ్చదనంతో నిండి కళకళ లాడుతూ ఉంటుంది. ఆ ఊరి పొలాలు ఎల్లపుడూ బంగారం లాంటి మూడు పంటల్ని ఇస్తాయి. ఆ ఊరి ప్రజలు వ్యవసాయాన్నే నమ్ముకొని ఆనందంగా జీవిస్తున్నారు.

అక్కడ ఉన్నత పాఠశాల పక్కనే ఒక పెద్ద చెట్టు ఉండేది. ఆ చెట్టు కిందనే ఉన్న రచ్చబండపై గ్రామ సర్పంచు ఆధ్వర్యంలో న్యాయ అన్యాయాలను నిర్దేశిస్తారు. చెట్టు మీద ఎన్నో రకాల పక్షులు కాపురం ఉంటాయి. ఊరు ఎప్పుడూ బంధుమిత్రులతో, పచ్చని చెట్లతో పశువులతో కలకలలాడుతూ ఉంటుంది.

విష్ణు 10 వ తరగతి పూర్తి చేసుకొని పై విద్య కొరకు పట్నంకు తన అమ్మా నాన్నలను, పాఠశాలను, తన ఊరిని వదిలి వెళతాడు. పట్నంలో ఎంతో చురుగ్గా తన విద్యను పూర్తి చేసుకున్నాడు. ఊరి మీది ప్రేమతో, వ్యవసాయం మీద అభిమానంతో, అగ్రికల్చర్ M. Sc పూర్తిచేసి, Ph.D కూడా చేశాడు.

విద్య అంతా పూర్తి అయ్యాక తను ఒక మొక్కల వైద్యుడు అయ్యాడు. చదువు పూర్తి అవగానే తిరిగి మహేంద్రపురికి చేరుకున్న విష్ణు ఎంతో ఆశ్చర్యానికి గురి అయ్యాడు. తను వదిలేసి వెళ్ళిన ఊరు. అతను గుర్తు పట్టనంతగా మారి పోయింది. అభివృద్ధి పేరుతో రాజకీయ నాయకులు తమ ఊరిని మొత్తం మార్చేశారు. పచ్చని పొలాల చోట పరిశ్రమలు, ఉక్కు కర్మాగారాలు ఏర్పడ్డాయి. అస్సలు . తన ఊరి పాఠశాల పక్కన ఉన్న పెద్ద చెట్టు ఇప్పుడు లేదు. పక్షులు తమ నివాసాన్ని కోల్పోయాయి. ఇదంతా చూసి బాధ పడతాడు విష్ణు.

పంట పొలాలు పరిశ్రమలకు వెళ్ళిపోయి నిరుద్యోగులు పెరిగిపోవడం గమనించాడు. 10 మందిలో నలుగురు ఉద్యోగం తమ సొంత ఊరి పరిశ్రమలలో చేస్తుంటే మిగిలినటువంటి 6 మందికి ఉద్యోగం లేక ఖాళీగా ఉన్నారు. మొక్కల విలువ తెలిసిన విష్ణు తన ఊరిలో మొక్కల నర్సరీని ఏర్పాటు చేస్తాడు. తను చదివిన చదువు సహాయంతో గాలి, నేల,నీటిలోని కాలుష్యాన్ని తట్టుకొని ఎంతో బలంగా, అందంగా మొక్కల అభివృద్ధి జరిగింది.

అతనిని చూసి 6 నెలలలోనే ఊరిలోని ప్రతి ఇల్లు మొక్కలపై ఆసక్తిని పెంచుకొని ప్రతి ఒక్కరు మొక్కలను పెంచడం మొదలుపెట్టారు. కొన్ని సంవత్సరాల లోనే మొక్కలు కాస్త చెట్లుగా తయారు అయ్యాయి. ఒకప్పుడు ఊరి మొత్తం మీద ఉన్న ఒకే ఒక్క పెద్ద చెట్టు ఇప్పుడు ఎన్నో చెట్లుగా ఎదిగాయి.

విష్ణు యొక్క సహాయ సహాకారాలతో నిరుద్యోగులు నర్సరీల నిర్వహణా బాధ్యతలు చేపట్టారు. ఎన్నో కొత్తకొత్త దేశ విదేశీ మొక్కల్ని పెంచుతూ అభివృద్ధి చేసి కొత్త రకాల మొక్కల్ని సృష్టించి విదేశాలకు ఎగుమతి చేస్తూ ఆర్థిక స్వావలంబనను సాధించారు. ఇప్పుడా గ్రామం అభివృద్ధికి చిరునామాగా ప్రపంచపటం లో గుర్తింపు పొందింది.

అభివృద్ధి మనల్ని ముందుకు తీసుకు వెళ్ళే విధంగా ఉండాలి కాని వెనక్కి లాగే విధంగా కాదు. అభివృద్ధి జరగడం మంచిదే కానీ, కాలుష్యం కాదు. సహజ వనరులను ఉపయోగించుకొని మంచిని చెయ్యాలి. వాటిని పాడు చెయ్యకూడదు అనే స్పృహ ప్రతీ ఒక్కరిలో కలగాలి. అప్పుడే ప్రగతి సాధ్యమవుతుంది. మనం మన పిల్లలకు వారసత్వంగా ఇచ్చే ఆస్తి పచ్చని చెట్లు.



# BROWN GIRLS CONFESSION

**A.S. Yasmeen,**
**II B.Sc (Data Science).**

You make me insecure
I'm not pale
But I know I'm beautiful and rare
Keep your opinions in your jail

Use some treatment
Telling me, "If I were you, it would
have been a punishment".
But with my low self-esteem,
I go back to whitening creams

As I'm gaining some confidence
I don't want to hear your resonance
Just because you have pale skin
doesn't make you any special
"Use some gram flour".
How many times did you rehearse?
You say this to everyone with dark complexion
You should be ashamed of your own reflection

Younger me was vulnerable
You made me feel like I'm disabled
I'm still raw and pure as chai
Let this complexion game die



# SKIT ON EMOTIONAL INTELLIGENCE

**Priya Sri,**
**Sankeerthana,**
**Mercy,**
**Lahari, IB.Sc(BZC)**

**Characters : Shopkeeper(Mr. Prathap), Mrs. Leela, Customer, Child.**

**Scenario:** when a rude and lazy shopkeeper meets a hurry customer what would happen, will they end up fighting……

**Child:** Uncle…. I want a chocolate

**Shopkeeper:** What do you want !

**Child :** I want a chocolate.

**Shopkeeper:** Here, take it (giving a simple candy)

**Child:** No.. Uncle I want a 5 Star.

**Shopkeeper:** You want 5 star.

**Child:** Hmm.

**Shopkeeper:** you are not even 5 feet and you want a five star (murmurs). Take it

**Leela:** Hello Mr. Pratahap…….

**Shopkeeper:** Ho.. Miss Leela…

**Leela:** What a Surprise! After a long time!

**Shopkeeper:** Ha, Mrs. Leela, it has been a long time. How are you?

**Leela:** Just fine. Thank you. How about you?

**Shopkeeper:** Feeling great. With your presence, its bright Leela...

**Leela:** So sweet of you, Prathap

**Shopkeeper:** Yeah! What are you here for?

**Leela:** Hmm! I just forgot. You know I just got married and my aunt want to

cook some round, big ,What do we call that some Cha……

**Shopkeeper:** You mean chapatti.

**Leela:** Ya maybe some sort, what flour do we use for making chapatti?

**Shopkeeper:** Its wheat flour let me get you, I have a branded one, and here it is.

**Leela:** Thank you and my house is full of rats they are annoying. Do you have anything to get rid of them?

**Shopkeeper:** Yes I do (brings a rat killing powder) you can use this.

**Leela:** Great! Can it kill humans too?

**Shopkeeper:** Maybe. But why are you asking this? (Shocked)

**Leela:** No, just to know! What else prathap.

**Customer:** Excuse me! (in a hurry)

**Shopkeeper:** Wait a minute (rude)

**Customer:** Excuse me! ( in a hurry)

**Leela :** Ok! Prathap. I think you are busy. I need to go now. Bye.

**Shopkeeper:** No Mrs. Leela, wait. Nothing important …. (annoyed by the customer)

**Customer:** Excuse me! I need soap.

**Shopkeeper:** Soap! Here, take it . (throws a random soap to him )

**Customer:** What is this? I want a branded one.

**Shopkeeper:** Yes. This is a branded one. I don't sell unbranded ones.

**Customer:** You call it a branded one? I want Santoor soap, not this .

**Shopkeeper:** Look Mr., this is so famous and branded than your soap you better take this or else leave. You are wasting my time .(losing his patience)

**Customer:** No Mr. Prathap even I am not free to play with I am in a hurry. Please give me a branded one (With high tone )

**Shopkeeper:** Why are you yelling at me? Ha, do you know who I am? (being serious)

**Customer:** Why are you so rude? Is this how you treat your customers?

**Shopkeeper:** Who are you to talk about me? This is how I treat just take the soap or else leave.(impatient)

**Customer:** (about to fight ) Do you know who is behind me? Be careful with your words .

**Shopkeeper:** Whoever they are, let them come to me. I will show them what I can do (approaching to fight)

**Customer:** Come on! Let's see who can win ! (loosing his rationality ) and about to fight. After watching the shopkeeper's physic, he was taken back and with emotional intelligence he just wanted to avoid the fight and end this topic.

**Customer:** Ok, Mr. Prathap, calm down! For today as I am in hurry I will take this but next time bring me a branded one (backs off )

**Shopkeeper:** Just leave, you coward……



# Presentation on – Etymology

**Shaik Asma,**
**II B.A (Special English)**

## Etymology:

- Etymology is the study of the origin of words and the way in which their meanings have changed throughout history.
- Etymology investigates and documents the lives (mainly the origins) of words.

### Importance of etymology

Etymology is important because by knowing it you can become a better wordsmith. If you understand where your words came from, you understand them better and may be able to use them more effectively, precisely and beautifully.




## Types of Etymology :

- Modifications
- Semantic Change (Change of meaning)
- Word Formation

## 1.Modifications :

Once people begin to use a word, they may change it, perhaps to make it easier to say, or to make it sound more different from other words, or other reasons. They may also form new words by modifying old words. ‘Selfie’ is a good example.

## 2. Semantic Change ( Change of Meaning):

Semantic change is a change in one of the meanings of a word. Every word has a variety of senses, connotations, which can be added, removed or altered over time.

There are different types of change.

**Examples:**

- Gentle’ was borrowed in Middle English in the sense of ‘born of a good-family, with a higher social standing’. Later the sense ‘courteous’ and then ‘kind, mild in manners’.
- Nice (Latin nescius ‘not knowing’) is recorded from the 13th century in the sense of ‘foolish’, then it shifted to ‘coy, shy’ and by the 16th century had the meaning ‘fastidious, dainty, subtle’ from which by the 18th century the sense ‘agreeable, delightful’ developed.
- ‘Silly’ (Old English sēlig ‘happy, fortuitous’) had by the 15th century the sense of ‘deserving of pity’ and then developed to ‘ignorant, feeble-minded’ and later ‘foolish’.

## 3. Word formation:

The Word Formation Process’ is regarded as the branch of Morphology. The main objectives of the word-formation process are to form new words with the same root by deploying different rules or processes.

## 9 ESSENTIAL WORD FORMATION PROCESSES

1.Derivation

2. Back Formation.

3. Conversion

4. Compounding

5. Clipping.

6.Blending

7.Acronyms

8.Borrowing

9. Coinage

**Derivation:**

Derivation is one of the significant word-formation processes that attach derivation affixes to the main form to create a new word. For ex: Justice – Injustice

**Back Formation:**

Back-formation is a word creation process in which prefixes or suffixes are removed from existing words. For ex: Proccesion – Process.

**Conversion:**

In conversion, a word of one grammatical form converts into another grammatical form without changing any spelling or pronunciation. For ex: Book- reading book & ticket booking.

**Compounding:**

Compounding is a word-formation process that allows words to combine to make a new word. For ex: Class-Room= classroom.

**Clipping:**

Clipping reduces or shortens a word

without changing the exact meaning. For ex: phone (telephone).

**Blending:**

In the 'Blending' word-formation method, the parts of two or more words combine to form a new word. For ex: Breakfast – lunch = Brunch.

**Acronyms:**

An Acronym is a popular word-formation process in which an initialism is pronounced as a word. For ex: "PIN is an initialism for Personal Identification Number used as the word 'pin."

**Borrowing:**

Borrowing' is another word-formation process in which a word from one language is borrowed directly into another language. For ex : the word umbrella in English has borrowed from Italian in 1609.

**Coinage:**

Coinage is a type of word formation process that is the creation and general use of new words through sources like commercial products, technology, music, movie, and so on. This type of word formation is not very common in English. For ex: Nylon, Vaseline etc.

# Indo European languages

**G. Prashanthi**

**II B.A (special English )**

**Definition :**

- Indo European is a family of Languages spoken in the 3 millennium B.C by an agricultural people originated in south-east Europe
- Indo European language is the 1st language of the 3 billion people in Europe

## Introduction to the Indo European family of languages:

- The term Indo-Europe language was introduced in the year 1816 by Franz Bopp of Germany and referred to a family of the language in Europe and Asia
- The home land of Indo European language family was located in the Pontiac steppes ( Now called as Ukrain) around 6000 years ago
- The Indo Europeans migrated to Europe and some other places and spread their language
- If we observe the language families like.

Dravidian : Telugu , Hindi , Malayalam……..etc

Sino – Tibetan : China, Tibet.. etc

Nigeria - Congo : Africa… etc

**Proto Indo family**

A language family refers to a group of languages that have developed from a common Ancestor.

The west Germanic language belongs to the Indo European family which is spoken in most of the European settlements.







**The proto Indo European family is classified into serval branches and sub families.**

- **Baltic – Slavic.**

  Russian

  Lithuanian

  Ukrainian

  Polish , Bulgarian

- **Germanic.**

  English
  Dutch
  German

  Swedish

  Norwegian
  Danish

- **Roman**

  French
  Spanish
  Italian
  Portuguese
  Romanian

- **Celtics**

  1. Irish
  Scottish

2. Welsh
   Breton

- **Indo – Iranian**
    1. Indian: Hindi , Urdu , Bengali, Marathi …. Etc
    2. Iranian: Farsi..etc

    Albanian
    Greek
    Armenian

**Indo European language divided into 2 groups :**

- **Centum group**

In centum group we have 4 Kingdoms in Indo European languages/western branches. They are ;

Germanic

Celtic

Greek

Roman

In centum group we see the letter ‘ k ‘

Pronounced as different meaning

Example :

. Latin – cent. - hundred

. Pecu – cattle

- **Satem group :**

Satem group we have 2 kingdoms of Indo European languages / Eastern branches there are

Baltic – Slavic

Indo – Iranian

In satem group we the letter ‘S’

Example. :

Sanskrit – satem – hundred

Pasu - animal.

# Various Influences on English Language

**Sk. Sanah**
**II B.A (Spl. English)**

## Latin influence on old English

Two thirds of English words are derived from Latin.

Before the Angles, Saxons, Jutes migrated to Britain. They traded and fought with Latin speaking Roman empire. As a result the Germanic tribes adopted many Latin words for common objects, food.

**Words :-**

Prima – First

Folia – leaves

Alba – white

## Latin influence of English language:

- English is a Germanic language. A significant portion of the English vocabulary comes from the Romance and the Latin sources.. The influence of Latin on English is primary lexical in nature.
- Some examples include allusion, democratic, enthusiasm, imaginary, sophisticated, etc. Many of these words were borrow directly from Latin both in its classical and medieval forms.
- Latin did not die but evolved into 5 Romance languages. They are Spanish, Italian, Portuguese, French and Romanian.

## French influence on English language:

- The Norman conquest in 1066 was the beginning of French invasion in England. For 300 years England was ruled by French kings. During the 300 years, the language of the High society, Government, law, and Administration was French.
- The French upper classes took into their hands the management affairs with the result that a host of military words came from France.

- Some of military words are war, peace, banner, officer, soldier, troops, Navy etc. The French also introduced the whole gamut of words pertaining to moral ideas from virtue to voice
- Such as duty, conscience, grace, charity, cruel, chest, desire, jealous, pity etc.
- One third of current English vocabulary is of French origin .
- During 17th century the accession of Charles II who had long lived at the French court on English thrown in 1660, intensified the French influence on English. French words borrowed during the time are dragoon, parole, reprimand, ballet, champagne etc.
- During 18th century words like regime, corps, espionage, depot, salon, bureau, picnic, brochure, police.



# నాకు నచ్చిన పద్యం

ముద్ర లావణ్య,
I B.Com (G).

తెలుగు సాహిత్యంలో వ్యక్తిత్వ వికాసాన్ని, మానవతా విలువల్ని తెలియజేసే పద్యాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో నాకు నచ్చిన పద్యాలలో ఒకటి -

ఒకచో నేలను బవళించు, నొకచో నొప్పారు బూసెజ్జపై,
నొకచో శాకము లారగించు, నొకచో నుత్కృష్టశాల్యోదనం
బొకచో బొంత ధరించు, నొక్కొక్కతారిస్ యోగ్యాంబర శ్రేణి, లె
క్కకురానీయడు కార్య సాధకుడు దుఃఖంబుస్ సుఖంబుస్ మాదిస్.

ఈ పద్యం భర్తృహరి రచించిన సుభాషిత త్రిశతి లోనిది. దీనిని తెలుగులోకి ఏనుగు లక్ష్మణ కవి అనువదించారు.

కార్యసాధకుని లక్షణాలు చెబుతూ చెప్పిన పద్యం ఇది. ఏదైనా ఒక పనిని సాధించాలి అనుకున్న మనిషి కాలాన్ని బట్టి ఒకసారి నేలపై పడుకుంటాడు. కుదిరితే పూల పరుపు పైన పడుకుంటాడు. ఒకచో సాధారణ కూరగాయాలతో భోజనం చేస్తాడు, మరొకచో శ్రేష్టమైన ఆహారాన్ని తీసుకుంటాడు. ఒకచోట బొంత చుట్టుకుంటాడు, మరోకచోట విలువైన వస్త్రాలు ధరిస్తాడు. కార్యసాధకుడు సుఖాన్ని, దుఃఖాన్ని లెక్క చేయడు. అని ఈ పద్యం యొక్క తాత్పర్యం.

ఏదైనా ఒక పనిని తలపెట్టినప్పుడు సౌకర్యాల గురించి ఆలోచించకూడదని, పనిని సాధించాలి అనే పట్టుదల మాత్రమే ఉండాలని, కష్టాలకు కుంగిపోవడం, సంతోషాలకు పొంగిపోకుండా తలపెట్టిన కార్యాన్ని పూర్తి చేయాలి అని దీని భావం. ఇలా ఉండేవాళ్లు ఎవరైనా ఉంటారా అంటే సమాధానం – పాండవులు అని చెప్పవచ్చు.

# పొడుపు కథ

సి. హెచ్. అఖిల,

I B.Com(G).

కాలక్షేపం కోసం అడిగే చిన్న చిన్న చిక్కు ప్రశ్నలను పొడుపు కథలు అంటారు. వీటినే సంస్కృతం లో ప్రహేళికలు అంటారు. అలాంటి ఒక పొడుపు కథ మీకోసం.

ఒడలి నిండ కన్నులుండు ఇంద్రుడు కాడు

కంఠ మందు నలుపు కాదు శివుడు

ఫణులను చంపు పక్షీంద్రుడా ? కాదు

దీని భావమేమి తిరుమలేశ

శరీరమంతా కన్నులుంటాయి కానీ ఇంద్రుడు కాదు అన్నారు. ఇంద్రుడికి వంటి నిండా కన్నులుంటాయని ప్రసిద్ధి. హాలాహలాన్ని మింగిన శివుని కంఠము నలుపు అని మనకు తెలుసు. కానీ శివుడు కాదట. ఫణి అంటే పాము. పాములను చంపేది గద్ద, అంటే పక్షీంద్రుడు అది కూడా కాదట. మరి అదేంటి......తెలిసిందా మీకు.

సమాధానం : నెమలి

నెమలికి వంటినిండ కన్నులుంటాయని మనకు తెలుసు, అదేనండీ నెమలి ఈకలకు ఉండే వాటిని కన్నులని అంటాము కదా!, నెమలి కంఠం శివుని కంఠం లా నీలి వర్ణమే ఉంటుంది. నెమలి కూడా పాములను వేటాడుతుంది. కాబట్టి సమాధానం నెమలి అవుతుంది.



# ఇదుగో పులి అంటే అదిగో తోక అన్నట్లు

యస్. మహిమ,

I B.Com(G).

"ఇదుగో పులి అంటే అదిగో తోక" అనేది ఒక సామెత. ఒక అసత్యం గురించి లేని విషయం గురించి ఒకరు చెప్పే విషయాన్ని మరొకరు గుడ్డిగా నమ్మి అది నిజమే అనేందుకు ఋజువులు వెతకడం, లేక దొరికే ప్రతీ దాన్నీ ఋజువుగా భావించే సందర్భంలో ఇలా అంటారు.

అబద్ధం వ్యాప్తి జరిగే విధానం ఇది. అయితే ఇందులో అమాయకత్వం, తెలియనితనం కనిపిస్తాయే కానీ కావాలని ఇతరులను వంచించే ప్రయత్నం కాదు. తాము విన్నదీ, కన్నదీ అబద్ధమని తరువాత తెలుసుకున్నప్పుడు అనుకుంటారు "ఇదుగో పులి అంటే అదిగో తోక అయినట్లయిందని". మీకు మరింత అర్థం కావడానికి ప్రచారంలో ఉన్న ఆ కథను చెబుతాను.

ఒకసారి ఒకవ్యక్తి తన స్నేహితునితో కలిసి వేటకు వెళ్ళాడు. అడివంతా వెదికినా ఒక్క జంతువు కూడా కనపడలేదు. ఇంతలో ఒక పొద కదులుతూ కనిపించింది. వెంటనే తన స్నేహితునితో "ఒరేయ్, అదిగో పులి కనిపించిందా" అన్నాడు. రెండో వాడికి ఏమీ కనిపించలేదు కానీ అలా చెబితే బాగోదని "అవును అదిగో తోక" అన్నాడు.

దాంతో అతడు బాణాలు వేశాడు. తరువాత వెళ్ళి చూస్తే, అక్కడ పులి కాదుకదా, కనీసం చిన్న జంతువైనా కనిపించలేదు. అదేమిటి నువ్వు తోక కనిపించిందని చెప్పావుకదా! అని స్నేహితునితో అంటే, నీకు పులి కనిపించినప్పుడు నాకు తోక కనిపించిందని చెప్పక పోతే బాగోదాని అలా చెప్పాను అంటాడు.



# యక్షగానం లో 'రసన'

బి. కోమలి

I B. Com(G)

ఈ మధ్య నేను చదివిన నాటకం యక్షగానం. యం.వి.యస్. హరనాథరావు గారు దీనిని రచించారు. ఈటెల్లా గుచ్చుకునే సంభాషణలు రాయడంలో, గుండెలు పిండేసే సన్నివేశాల రూపకల్పనలో సిద్ధహస్తులు వీరు. వీరు కేవలం నాటకాలే కాదు, అనేక సినిమాలకు కథలు అందించారు. సంభాషణలు రాశారు. నటనా ప్రవేశం కూడా ఉంది.

సన్నివేశం లో గుండెను పిండే విషాదం ఉన్నా, దానిని నొక్కిపెట్టి హాస్యంగా మాట్లాడడాన్ని "రసన" అని పిలిచారు శ్రీశ్రీ. ఈ 'రసన' చాలా నాటకాలలో కనిపిస్తుంది. ఈ 'రసన'ను పండించడంలో సిద్ధహస్తులు యం.వి.యస్. హరనాథరావు గారు. వీరి యక్షగానం నాటకం విషయానికి వస్తే దానిలో రసనా సన్నివేశాలు అనేకంగా కనిపిస్తాయి, అవి ప్రేక్షకుల, పాఠకుల గుండెను పిండేస్తాయి. యక్షగానం నాటకం లోని అలాంటి కొన్ని సన్నివేశాలను ఇప్పుడు చూద్దాము.

యక్షగానం నాటకంలో ప్రధానపాత్ర భట్టు. అతడు కళ కళ కోసమే సంపాదన కోసం కాదని నమ్మే వ్యక్తి. కళాకారుడిగానే తనువు చాలించాలని అతని కోరిక. అతని కుమారుడు ప్రహ్లాదుడు. అతడు భామా కలాపం ప్రదర్శించడంలో సిద్ధహస్తుడు. తనకు కళ కన్నా జీవితం ముఖ్యం. అందుకే ఇక భామ వేషం వేయను అంటాడు. దేశంలో కళాకారుల శవాలను చందాలు వేసుకొని దహనం చేస్తున్నారు. మనకా పరిస్థితి రాకుండా చూసుకోవాలి అంటాడు. కొంత కాలంగా దగ్గుతో బాధ పడుతున్నాడు. వైద్యం చేయించడానికి భట్టు వద్ద డబ్బులు లేవు. అలాంటి సందర్భంలో రచయిత భట్టు పరిస్థితిని వర్ణిస్తూ "రంగస్థలం మీద భట్టులో నటరాజు నృత్యం చేస్తే, దారిద్ర్యం భట్టు గృహంలో విలయతాండవం చేస్తుంది". అంటాడు.

ఆ దారిద్ర్యాన్ని భరించలేకే కళాకారుడైన తన తమ్ముడు కేశవ వర్మ నాటక కళను వదిలి మద్రాసు వెళ్ళిపోయాడు. సినిమాల్లో చేరి బాగా సంపాదించాడు. అన్నను కూడా అక్కడికే వచ్చేయమంటాడు.

ఒకవైపు తిండిలేక కడుపు మాడిపోతూ ఉంటే, తనకేం హాయిగా బ్రతుకుతున్నానని నటిస్తాడు తమ్ముడి ముందు తన దారిద్ర్యం తెలవడం ఇష్టం లేక. పది పైసల తాంబూలం (తమలపాకు) నమలుతూ బలవంతపు తేనుపులు తీస్తూ, చాలా బేషుగ్గా బ్రతుకుతున్నట్టు అతను మాట్లాడే మాటలు, చేసే నటన మన కళ్ళలో నీళ్ళు తెప్పిస్తాయి. చివరికి తన లేనితనం తమ్ముడికి తెలిసినందుకు కుంగిపోతాడు.

ప్రహ్లాదుడి క్షీణిస్తున్న ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయక నాటక ప్రదర్శనకు ఒప్పుకుంటాడు భట్టు. ప్రహ్లాదుడి విషమిస్తున్న ఆరోగ్యం అతడిలో ఆందోళన కలిగిస్తున్నా, ప్రేక్షకులను తన నటనతో నవ్వించాలని, మెప్పించాలనీ ప్రయత్నించడం "రసన" పోషణకు పరాకాష్ట గా చెప్పవచ్చు.

ప్రహ్లాదుడు ప్రదర్శన సమయం లోనే దగ్గీ దగ్గీ చనిపోతాడు. అతడి శవ సంస్కారానికి కూడా భట్టు వద్ద డబ్బులు లేక తనను సత్కరిస్తూ కప్పిన శాలువా ను జోలెగా పట్టాడు. "ప్రేక్షకులారా మీ అభిమానం చిన్నచూపు చూస్తే నా బిడ్డ శవాన్ని కాకులకు వదిలి ఈ కళకు దూరంగా బ్రతుకుతాను" అంటాడు. ఈ సన్నివేశం ద్వారా ఆధరణ తగ్గుతున్న నాటక కళా స్వరూపం ఏమిటో మనకు తెలుస్తుంది.



# అంతా మన మంచికే

**K. Shoba,**

**I B.Com (G).**

అంతా మన మంచికే అనేది ఒక జాతీయం. చెడు జరిగినప్పుడు బాధ పడకుండా అంతా మన మంచికే అని మనసును సముదాయించుకోవడంలో పొందే తృప్తి ఆధారంగా వెలువడిన జాతీయం ఇది. ఒక రాజువద్ద పనిచేసే మంత్రి అన్నింటికీ "అంతా మన మంచికే" అనే దానిపై ఈ జాతీయం ఏర్పడింది.

ఈ జాతీయాన్ని మనలో 'పాజిటివ్' దృక్పథాన్ని కలిగించడానికి, జరిగిన చెడును తలచుకొని పదేపదే బాధపడుతూ మానసిక స్థైర్యాన్ని కోల్పోకుండా, ఉండటానికి ఉపయోగిస్తారు. ఇది అందరికీ బాగా అర్థం కావడానికి ఒక కథ కూడా చెబుతారు. ఒక 'మోటివేషనల్' క్లాస్ లో నేను విన్న ఈ కథను మీకూ చెబుతాను.

అనగనగా ఒక రాజ్యం లో రాజుగారు మంత్రి సలహాలతో జనరంజకంగా పాలిస్తూ ఉండేవాడు. అతని మంత్రికి భగవంతుని పైన అమితమైన విశ్వాసం. "శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని" అతని నమ్మకం. ఏది జరిగినా 'భగవంతుడే అలా చేయించాడు' అంటుండేవాడు. ఎవరు ఏ విషయం చెప్పినా "అంతా మన మంచికే జరిగింది" అంటుండేవాడు. ఆ మాటలు విన్న ప్రజలు కూడా మంత్రిగారు మన మంచికే అని చెప్పారు కదా ! మంచే జరుగుతుందిలే అని సర్ది చెప్పుకునేవాళ్ళు.

ఒక రోజు రాజు శత్రుదేశంతో యుద్ధం చేస్తుండగా అతని చిటికెన వేలు తెగిపోయింది. కానీ యుద్ధంలో విజయం సాధించాడు. రాజ్యాన్ని విస్తరించాడు. విజయోత్సవ సభలో రాజు తన విజయాన్ని గూర్చి ప్రజలకు చెబుతూ తన చిటికెన వేలు తెగిపోయిన సంగతి కూడా చెబుతాడు. పక్కనే ఉన్న మంత్రికి చూపిస్తాడు. అది చూసిన మంత్రి యథాప్రకారం 'అంతా మన మంచికే జరిగింది లేకపోతే భగవంతుడు అలా ఎందుకు చేస్తాడు' అంటాడు. అది విన్న రాజు అవమానం గా భావిస్తాడు. తన పట్ల జాలిపడటం, బాధ పడటం మానేసి "అంతా మన మంచికే" అంటాడా అని కోపంతో మంత్రి ని రాజ్యంలో ఉండటానికి వీల్లేదని అడవిలోనే ఉండాలని శిక్ష విధిస్తాడు. మంత్రి దానిని కూడా సానుకూల దృక్పథం తోనే చూసి అంతా మన మంచికే 'దైవేచ్ఛ' అనుకుంటాడు.

అలా కొంతకాలం గడిచింది. ఒకరోజు రాజు వేటకు వెళ్ళాడు. ఒక దుప్పిని వేటాడుతూ అడవిలో చాలా దూరం వచ్చాడు. అప్పటికే అమావాస్య రోజులు కావడంతో త్వరగా చీకటి పడింది. దగ్గరలోని మర్రిచెట్టుపై మంచెను ఏర్పరచుకొని పడుకున్నాడు. బాగా నిద్రపోయాడు.

తెల్లవారి లేచి చూసే సరికి కొందరు ఆటవికులు అతన్ని బంధించారు. వారి దేవతకు రాజును బలివ్వడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. బలంగా దృడంగా ఉన్న వ్యక్తిని దేవతకు బలి ఇస్తే సంతోషిస్తుందని ఆనందపడిపోతారు. అక్కడ పండగ వాతావరణం నెలకొంటుంది. రాజు ప్రాణ భయంతో వణికిపోతాడు.

బలి ఇవ్వడం కోసం రాజును ముందుగా స్నానానికి తీసుకెళతారు. అక్కడ వారు రాజుకు తొమ్మిది వెళ్ళే ఉండటాన్ని గమనిస్తారు. అవయవ లోపం ఉన్న వాళ్ళను బలి ఇవ్వ కూడదు అని నాయకుడు ప్రకటించడంతో, వారు రాజును తీసుకెళ్ళి అడవి చివర్లో వదిలేసారు. రాజుకు దగ్గరలో ఒక ఆశ్రమం కనిపించింది. అక్కడకు వెళ్ళిన రాజు అక్కడ ఉన్న సన్యాసిని చూసి ఆశ్చర్య పోతాడు. ఆయన తాను బహిష్కరించిన తన మంత్రే.

ఆ మంత్రితో తన అనుభవాన్ని చెప్పి, మీరు చెప్పినట్టుగానే నా వేలు లేకపోవడం వల్ల మంచే జరిగింది. కానీ మిమ్మల్ని బహిష్కరించడం వల్ల మీకు జరిగిన మంచి ఏంటి అని అడుగుతాడు. అప్పుడు మంత్రి, “రాజా ! నేను మంత్రిగానే ఉంటే మీరు వేటకు వెళ్ళినప్పుడు మీతో పాటే నేనూ రావాల్సి వచ్చేది. మీకు అవయవ లోపం ఉండటం వల్ల మిమ్మల్ని ఆ ఆటవికులు బలి ఇవ్వకుండా వదిలేసారు, మీ పక్కనే ఉన్న నాకు యే అవయవ లోపం లేదు కాబట్టి మిమ్మల్ని వదిలేసి నన్ను బలి ఇచ్చేవారు. మీరు నన్ను అడవులకు వెళ్లిపొమ్మన్నారు కాబట్టి మీతో వేటకు రాలేదు, బలి కాలేదు. అలా నాకు కూడా మంచే జరిగింది కదా” అంటాడు. మంత్రి దృక్పథాన్ని అంగీకరించిన రాజు తన రాజ్యానికి తిరిగి మంత్రిని ఆహ్వానిస్తాడు.



## నాకు నచ్చిన కథ – 'కాలం మారుతోంది'

యం. సుప్రియ, I B. Com (G).

ఈ మధ్య కాలంలో నేను చదివిన కథల్లో నాకు బాగా నచ్చిన కథ "కాలం మారుతోంది". ఈ కథను వలివేటి నాగచంద్రావతి గారు రచించారు. ఈనాడు ఆదివారం అనుబంధంలో(11.06.2023) ప్రచురింపబడింది. ఈ కథ 'నేను' అంటూ ఉత్తమ పురుష కథనం లో నడిచింది.

చిన్నప్పుడు నాన్న చేతిలో దెబ్బలు తిన్న అమ్మ ఏడుపు రచయిత్రిని వెంటాడుతూనే ఉన్నాయి. "చేసిన నేరాలు లెక్క చూసి లెక్క చూసి శిక్షించేది యముడు. ఏ తప్పూ లేకుండానే ఆడదాన్ని శిక్షించేది మొగుడు". అంటూ అమ్మ వంటి మీది వాతలకు నూనె రాస్తూ నానమ్మ చెప్పిన మాటలు ఐదేళ్ల వయసులో అర్థం కాలేదు కానీ, వయసు పెరిగే కొద్దీ అవగతం అయ్యాయి. "అమ్మను హింసించే అధికారం నాన్నకు ఎవరిచ్చారు" అనే నా సందేహానికి నానమ్మ "గొడ్డు మెడలో పలుపుతాడు, ఆడదాని మెడలో పసుపుతాడు వేశాక వాడే యజమాని. మెడ పుండు పడినా ఎద్దు ఓర్చుకోవాల్సిందే, వంటి మీద వాత పడినా ఆడది ఓర్చుకోవాల్సిందే....." అనేది. అలాంటప్పుడు ఎందుకు తిరగబడరు అనే ఆమె ప్రశ్నకు సమాధానం రాకుండానే ఆంక్షల మధ్య పెరిగి పదిహేనేళ్ల వయసులోనే పెళ్లిచేసుకుకోవాల్సి వచ్చింది.

అత్తగారింటిలో అడుగు పెట్టగానే పని మనిషిని మాన్పించారు. బాలవితంతువైన ఆడపడుచు ప్రభావతిని ఈసడించుకునేవాళ్ళు ఇంట్లో వాళ్ళు. ఆమెకూ మార్గం చూపాలి అనుకునే వారు ఆ ఇంట్లో లేరు. తన సలహాలను గౌరవించరు. నోరు తెరచి మాట్లాడే అవకాశం ఇచ్చేవారే కాదు. తరతరాలుగా నరనరాల్లో జీర్ణించుకు పోయిన బానిసత్వాన్ని తుంచివేయలేకపోతోంది ఆమె. వారి ఏకఛత్రాధిపత్యం భరించలేని బానిసత్వాన్ని అనుభవిస్తుంది. తను తన భర్త తప్పనిసరిగా ఒకే బాటలో నడుస్తున్న బాటసారులుగా భావిస్తుంది తప్ప ఈయన నా మనిషి అనే భావన ఆమెకు తన భర్త పట్ల కలుగలేదు.

ఆమె ఆశించిన స్వాతంత్ర్యం తన కూతురు లావణ్యలో చూసి చాలా సంతోషించింది. తనకు పెళ్లికొడుకు నచ్చలేదని నిష్కర్షగా చెప్పేది. తన అభిరుచులకు తగ్గ వ్యక్తి వచ్చే వరకు ఎదురుచూసింది. మౌన ముని లాంటి భర్త గౌతమ్ నెమ్మది తనాన్ని తనకు అనుకూలంగా మలచుకుంది. అత్తగారిని, మామ గారిని, మరిదిని తన గుప్పిట్లో పెట్టుకొని ఆడించింది. ఎప్పుడైనా రచయిత్రి తన కూతురు దగ్గరకు వెళ్ళినప్పుడు ఆమె అత్తా మామ కోడలు గురించి చెప్పి బాధపడేవారు. "నీకింత గడసుతనం ఎలా అబ్బిందే" అని కూతురు లావణ్య ను ప్రశ్నిస్తే, "లేకపోతే నీకులా చచ్చుగా పడి ఉండమంటావా? అది

నావల్ల కాదు. అయినా ఎప్పుడూ మగవాడి ఆధిపత్యానికి లోబడే ఉండాలా? పద్ధతి మార్చాలి అనిపించింది. మార్చి చూపించాను అంది" విలాసంగా. చేతులారా తన సంసారాన్ని తన ఆధిపత్య ధోరణితో మనఃశాంతి లేకుండా నరకంలా చేసుకుంది లావణ్య.

రచయిత్రి కుటుంబ సభ్యులు ఉత్తరదేశ యాత్రలకు వెళుతూ ఆమెను లావణ్య కూతురు వెన్నెల వద్ద విడిచిపెట్టారు. ఆమె భర్త గోపీకృష్ణ ఆప్యాయత, ఆమె మామగారు విశ్వనాథం గారి ఆధరణ ఆమెకు ఆశ్చర్యాన్ని కలిగించాయి. తాను ఎన్ని మధురానుభూతుల్ని కోల్పోయిందో అర్థం అయింది. భార్యా భర్తలు ఇద్దరు కలిసి ఇంటి పనులు చకచకా చేసుకుంటూ, అహంకారం వదిలి ప్రవర్తించడం ఆమెను ఆకట్టుకుంది. అందరూ కలిసి 'బ్రేక్ ఫాస్ట్' , 'డిన్నర్' కలిసి కబుర్లు చెప్పుకుంటూ ఆహ్లాదంగా ముగించడం సంతోషాన్ని కలిగించాయి.

వెన్నెల డైనింగ్ టేబల్ సద్దుతుంటే ఎంగిలి కంచాలు కడుగుతున్న గోపీకృష్ణ తో "నువ్వీ ఆడ పనులన్నీ చేయడం నాకు నచ్చడం లేదయ్యా" అంటే గోపీకృష్ణ మందహాసం తో "మీరు తాతల నాటి రూల్స్ చెబుతున్నారు అమ్మమ్మా. మా జనరేషన్ లో ఆడపనీ మగపనీ అని కేటాయింపులు లేవు. ఆడవాళ్లని బానిసల్లాగా 'ఫోర్త్ గ్రేడ్' కి తొక్కేయడమూ లేదు మగవాడికి కిరీటం పెట్టి సింహాసనం ఎక్కించడమూ లేదు. ఇప్పుడు అందరూ సమానమే ........మీరు పురుష లక్షణంగా భావించే ఉద్యోగం నాతో పాటూ వెన్నెలా చేస్తుంది. మరి ఇంటిపని తనపై రుద్దడం సబాబా ? ఆ శ్రమ లో నేనూ సగం పంచుకుంటే తప్పేమిటీ ?" అంటాడు. స్నేహితుల్లా మెలిగిన తల్లిదండ్రులను చూస్తూ ఎదిగాడు. సుమిత్ర వంటి మాతృమూర్తి శిక్షణలో పెరిగిన గోపి విదేశాల్లో చదువుకున్నా అహంకారం లేని ఆదర్శ వ్యక్తి. వెన్నెలను సహధర్మ చారిణిగా గౌరవించడం, ప్రియురాలిగా ప్రేమించడం చూసిన ఆమె ఆనందపడింది.

స్వార్థంతో, నిరంకుశత్వంతో అందరినీ దూరం చేసుకున్న లావణ్యలా వెన్నెల తయారవ్వలేదు. మీవాళ్ళూ మావాళ్ళూ అనుకోకుండా అందరినీ సమానంగా చూస్తూ మనవాళ్ళు అంటూ గౌరవిస్తున్న వెన్నెల సంసారాన్ని స్వర్గం చేసుకుంటుంది.

ఈకథ లో మనం ఐదు తరాల అంతరాల్ని చూస్తాం. మారుతున్న కాలంతో పాటూ మారుతున్న మనుషుల్ని చూస్తాం. సంకుచితత్వంతో కాపురాల్ని కూలదోసుకుంటున్న వాళ్ళనీ చూస్తాం. అహంకారాన్ని వదిలి ఆదర్శంగా జీవిస్తున్న వాళ్ళనూ చూస్తాం. మన జీవితం మనది. దానిని స్వర్గం చేసుకోవాలా నరకం చేసుకోవాలా అనేది మన చేతుల్లోనే ఉంటుంది అనే విషయం నాకీ కథ ద్వారా అవగతమైంది.

# భారతీయ సంస్కృతి సంప్రదాయాలు

డి. నాగలక్ష్మి

III B.Sc (Data Science)

మన పూర్వీకులు మనకు చెప్పిన ప్రతి సంప్రదాయం వెనక లాజిక్ ఉంది. కొన్నేళ్లుగా వస్తున్న ఈ ఆచారాలను వాళ్ళు ఊరికే చెప్పలేదు. అవన్నీ మనకు ఎంతో ప్రయోజనాలను చేకూరుస్తాయి. అందుకే.... వాటిని సంప్రదాయం రూపంలో పాటించేలా అమలుచేశారు.

భారతీయులు పాటించే కొన్ని సంప్రదాయాలు, వాటి వెనక ఉన్న లాజిక్స్-

1. పూర్వకాలంలో మగవాళ్లు చాలా శారీరకంగా చాలా కష్టపడేవాళ్లు. పనులు చేసేవాళ్లు మహిళలు కేవలు ఇంటిపనికే పరిమితం అయ్యేవాళ్లు. తగినంత శారీరక శ్రమ లేకుండా, ఇంట్లోనే ఉండటం వల్ల మహిళలు ఎక్కువగా 'హైబ్లడ్ ప్రెజర్' సమస్యతో బాధపడేవాళ్లు. కాబట్టి మహిళలు.. ఇలాంటి అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండాలని భావించిన మన పూర్వీకులు, వాళ్ల చేతులకు గాజులు వేసుకునే సంప్రదాయాన్ని తీసుకొచ్చారు. మణికట్టు పై ఉండే గాజులు శరీరాన్ని యాక్టివేట్ చేస్తాయి. గాజులు ఒకదానికొకటి రాపిడి చేయడం వల్ల 'బ్లడ్ ప్రెజర్' నార్మల్ గా ఉంటుంది. గాజుల ద్వారా చర్మానికి ఎలక్ట్రిసిటి అందుతుంది.

2. చిన్న పిల్లలకు చెవులు కుట్టించే సంప్రదాయం అందరూ పాటిస్తారు. చిన్నపిల్లలకు ఏడుపు తెప్పించే ఈ సంప్రదాయం వెనక ఆక్యుపంక్చర్ ట్రీట్మెంట్ దాగుంది. అందుకే, ఈ ఆచారాన్ని ప్రతి ఒక్కరూ పాటిస్తారు. మన భారతదేశంలో చాలా ప్రాంతాల్లో అమ్మాయిలు, అబ్బాయిలకు ఇద్దరికీ చెవులు కుట్టిస్తారు. చెవుల బయటవైపు చాలా ఆక్యుపంక్చర్ పాయింట్స్ ఉంటాయి. ఇవి ఆస్తమా నయం చేయడానికి చాలా ఉపయోగపడతాయి. అందుకే ఈ సంప్రదాయం తీసుకొచ్చారు మన పూర్వీకులు.

3. హిందూ సంప్రదాయంలో రావి చెట్టుకి చాలా ప్రాముఖ్యత ఇస్తారు. చాలా పవిత్రంగా పూజిస్తారు. దీని వెనక ఆసక్తికర రహస్యం ఉంది. రావిచెట్టు అన్ని చెట్ల కంటే ఎక్కువ ఆక్సిజన్ ని రాత్రి పూట ఉత్పత్తి

చేస్తుంది. ఇలాంటి అరుదైన గుణం కలిగి ఉండటం వల్ల ఈ చెట్టుని పుజించడం వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ ను గ్రహించవచ్చనే ఉద్దేశ్యంతో ఈ చెట్టుకి పూజలు చేసే సంప్రదాయాన్ని మన పూర్వీకులు తీసుకొచ్చారు.

4. పెళ్లైన మహిళలు మట్టెలు ధరించడం మన హిందూ సంప్రదాయంలో భాగం. ఈ మట్టెలను కాలి రెండో వేళికి ధరిస్తారు. ఈ వేలు గర్భాశయం, గుండెకు కనెక్ట్ అయి ఉంటుంది. రక్త ప్రసరణ ఈ మట్టెలు ధరించడం వల్ల సజావుగా జరిగి, రుతుక్రమం క్రమపద్ధతిలో ఉండేలా చేస్తుంది. వెండి మట్టెలే ధరించడం వల్ల అది. సోలార్ ఎనర్జీని గ్రహించి, శరీరం మొత్తానికి అందిస్తుంది.

5. గంటలు కొట్టడు వల్ల మైండ్ ను రిలాక్స్ చేసే ఏకాగ్రత పొందుతామని సైన్స్ చెబుతుంది. గంటలు కొట్టినప్పుడు ఉత్పత్తి అయ్యే శబ్దం మెదడుకి చెందిన కుడి వైపు భాగాలను ఉత్తేజపరుస్తుంది. ఒకసారి గంట కొడితే ఏడు రకాల తరంగాలుగా శబ్దాలు వస్తాయట. ఏడు చక్రాలను ఇవి శరీరం లోని ఏడు నాడీ చక్రాలను ఉత్తేజపరుస్తాయి. నెగిటివిటీని తొలగిస్తాయి. గంట చేయడానికి ఉపయోగించిన లోహం వైబ్రేషన్స్ ని ఉత్పత్తి చేస్తుంది. ఇది గాలిలోని బ్యాక్టీరియా, క్రిములను నాశనం చేస్తుంది.

6. భూమికి గురుత్వాకర్షణ శక్తి ఉన్నట్టే మనుషుల శరీరానికి కూడా ఉంటుంది. మనం నిద్రపోయేటప్పుడు ఇది రివర్స్ పొజిషన్లో మారుతుంది. మనం నిద్రపోయేటప్పుడు శరీరంలోని గురుత్వాకర్షణ. భూమి గురుత్వాకర్షణకు పూర్తిగా అసమానంగా మారుతుంది. దీనివల్ల బీపీ సమస్యలు, గుండె సమస్యలు ఎదురవుతాయి. అలాగే శరీరం కూడా కొంత ఇనుము కలిగి ఉంటుంది. ఉత్తరం వైపు తలపెట్టుకొని పడుకున్నప్పుడు, ఐరన్ మెదడు దిశగా వెళ్ళి తలనొప్పికి కారణమవుతుంది. అలాగే అల్జీమర్స్, ఏకాగ్రత కోల్పోవడం, మెదడు సమస్యలు ఎదురవుతాయి. అందుకే ఆలోచించి మన పూర్వీకులు అటువైపు తలపెట్టుకోకూడదని చెప్పేవాళ్ళు.

7. కుంకుడు, పసుపు, నిమ్మ, మెర్క్యూరీ మెటల్లో చేస్తారు . దీన్ని ధరించడం వల్ల బ్లడ్ ప్రెజర్ ని కంట్రోల్ చేసి, లైంగిక సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. మెర్క్యూరీ ఒత్తిడిని తొలగిస్తుంది.

8. నమస్కారం పెట్టే సంప్రదాయం వెనకా రహస్యం ఉంది. నమస్కారం పెట్టడానికి రెండు చేతులు జోడించడం వల్ల అరచేతులు, వేళ్ల చివర్లు కలుస్తాయి. వేళ్ల చివరి భాగాలు కళ్లకి చెవులకి, మెదడుకి

ప్రెజర్ పాయింట్స్ రెండు చేతులు జోడించినప్పుడు, మనం నమస్కరిస్తున్న వ్యక్తిని ఎక్కువకాలం గుర్తుపెట్టుకునేలా చేస్తుంది. అందుకే ఈ సంప్రదాయాన్ని తీసుకొచ్చారు.

9. మనం నేలపై కూర్చుని తినే అలవాటుని చిన్నప్పటి నుంచి చూస్తూనే ఉన్నాం. అదికూడా కాళ్లు మడతపెట్టి. కూర్చుంటాం. దీన్ని అర్థ పద్మాసన లేదా సుఖసన అని పిలుస్తారు. ఇలా కూర్చుని తినడం వల్ల జీర్ణక్రియ సజావుగా జరుగుతుంది. శరీరానికి సాంత్వన ఇస్తుంది.

10. పూర్వకాలం డబ్బులు రాగి నాణేల రూపంలో ఉండేవి. ఇప్పుడు స్టెయిస్ లెస్ స్టీల్ లో తయారు చేస్తారు. అప్పట్లో నదుల ద్వారా మాత్రమే నీళ్లు పొందేవాళ్లు. మన పూర్వీకులు రాగి నాణేలను నదుల్లోకి విసిరేసే సంప్రదాయాన్ని పాటించేవాళ్లు రాగి నాణేలను నదుల్లోకి విసిరేయడం వల్ల నీటిని శుద్ధి చేస్తుంది. ఈ కారణంగా గుళ్లలో కూడా రాగి పాత్రలు ఉండేవి. రాగి నీటిని 99.9 శాతం శుభ్రం చేస్తుంది.



# తెలుగు భాష – సంస్కృతి

కె. వైష్ణవి,
III B.A (TTM).

దేశ భాషల్లో కెల్లా తీయనైన భాష, ప్రపంచ భాషల్లోనే ఉత్తమ లిపి కలిగిన రెండవ భాష (మొదటి ఉత్తమ లిపి కలిగిన భాష కొరియా) మన తెలుగుభాష. ఇంతటి ప్రత్యేకతలు కలిగిన భాష నేడు ఎందుకు అనాదరణకు గురువుతుంది. మీరెప్పుడైనా ఆలోచించారా. ఆలోచిస్తే మంచిదే కానీ లోచించకుంటే....? ఇపుడు ఆలోచించండి! ఎందుకంటే భాషకు, సంస్కృతికి అవినాభావ సంబంధం ఉంది. మన మాతృ భాషను మారిస్తే మన సంస్కృతిని మరిచినట్టే.

దేశం లోని వివిధ భాషలు మాట్లాడే ప్రజల సంస్కృతే మన దేశ సంస్కృతి. మన దేశ సంస్కృతి ఎంతో విశిష్టమైనది. దేశంలో ఉన్న అన్ని సమాజాల సంస్కృతుల సమ్మేళనమే మన దేశ సంస్కృతి అని చెప్పవచ్చు. ప్రతీ సమాజానికి ఓ సంస్కృతి ఉంటుంది. దీన్ని బట్టే ఒక సంస్కృతిని మరో సంస్కృతిలో పోల్చి చూడటం అనేది జరుగుతుంది. పాశ్చాత్య సంస్కృతీ ప్రభావానికి లోనై, అసలు మన సంస్కృతి అంటే ఏమిటి అని అడిగేవారు ఉన్నారన్నా  ఆశ్చర్యపోనవసరం లేదు. అలా ఉన్నారు కొందరు ప్రస్తుతం మన సమాజంలో.

సంస్కృతి అంటే ఇంకేదో కాదు మనభాష, ఆచార వ్యవరాలూ, బంధాలు, విలువలు, నీతి సుత్రాలు, విద్యావ్యవస్థ మొదలగునవి. ఇవన్నీ మన సంస్కృతిలో అంతర్భాగం సంస్కృతి అంటే ఇది. మన సంస్కృతికి మూలమైన తెలుగు భాషను మనం మరచిపోతే ఇంకెక్కడ ఉంటుంది మన తెలుగు సంస్కృతి!

నేను గమనించిన దాన్ని బట్టి చెపుతున్నాను, తెలుగు భాష మాట్లాడితే తాము చదువుకోని వారము అనుకుంటారేమో అని భావిస్తారని,  తాము చదువుకున్నవాళ్ళము అని అవతలి వారికి తెలియజేయాలనే ఉద్దేశంతోనే చాలా మంది పరభాష అయిన ఆంగ్ల భాషను మాట్లాడుతున్నారని గమనించా. ఇలాంటి ఒక భావన ఏర్పడటానికి గల కారణాలు అనేకం కావచ్చు. ఏదైనా అవ్వని కానీ ఇలాంటి భావన అనేది ముమ్మాటికి తప్పు అని నా అభిప్రాయం.

పరస్పరం ఒకరికొకరు భావాలను వ్యక్త పరచడంతో వలనే సంస్కృతి అనేది రూపొందు తుంది. అలాంటి భావ వ్యక్తీకరణకు ఆయువు పట్టు వంటిది భాష, అలాంటి మన తెలుగు భాషను పట్టించుకోకపోతే ఇక మన సంస్కృతి ఉనికి ఎక్కడిది? మన భాషతో పాటు ఇతర భాష మాట్లాడే వారితో మాట్లాడటం కోసం. మరో భాషను అభ్యసించవచ్చు. ఇందుకు నేను విరుద్ధం కాను. కానీ ఆ మరో భాష మన సొంత భాష ఉనికిని పోగొట్టకూడదు. అని నా అభిప్రాయం.

సంస్కృతిలో మార్పులు అనేవి సహజం. తరాలు మారుతున్న కొద్దీ కాలనుగుణంగా ఇతర సంస్కృతులలోనివి మన సంస్కృతిలో సంగ్రహించుకోవడం కొన్ని వదిలేయడం అనేవి జరుగుతూ ఉంటాయి. అలా అని భాషనే వదిలేస్తే ఇక కొన్ని రోజులు అయ్యాక తెలుగు సంస్కృతి మాయమైనా ఆశ్చర్యపోనవసరం లేదు.

ఆయా సమాజాల వారు మాట్లాడే వారి స్వంత భాషను మాతృభాష అంటారు. ఎందుకుంటే మనకు జన్మనిచ్చి అన్ని నేర్పింది తల్లి. అలాగే పుట్టిన దగ్గర నుండి మనం అన్నీ గ్రహించేది, తెలుసుకునేది తల్లి భాషలో. అందుకే దాన్ని మాతృభాష అంటారు. తెలుగు మన మాతృభాష, కాబట్టి ఇకనుంచైనా తెలుగు వారితో తెలుగులోనే మాట్లాడదాము. తెలుగు సంస్కృతిని కాపాడుదాం. ఏమంటారు?

**ఇప్పుడు తెలుగు భాష గురించి కొంత తెలుసుకుందాం.**

తెలుగు భాష గురించి చెప్పుకునేందుకు ఎంతో ఉన్నా కొన్ని ముఖ్య విషయాలను మాత్రమే సంక్షిప్తంగా తెలియజెప్పాలి అనుకుంటున్నా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అధికారిక భాష అయిన తెలుగు భాష ద్రవిడ భాషలలో ఒకటి. 2008 లో మన తెలుగు భాషకి అలాగే మిగతా భాషలైన కన్నడ, తమిళ భాషలకు భారత ప్రభుత్వము "ప్రాచీన భాష" హోదాను కల్పించింది.

తెలుగు పదజాలం పై కొన్ని భాషల ప్రభావం ఉంది. ముఖ్యంగా సంస్కృత భాష ప్రభావం తెలుగు పదజాలం పై చాల ఎక్కువ. ఇకపోతే తెలుగు భాష పై తెలుగు ప్రజలను పాలించిన పాలకుల భాషా ప్రభావం కూడా చాలా ఎక్కువే ఉందని చెప్పవచ్చు. ఈ విషయం తెలంగాణ ప్రాంత మండలికంలో మనం

గమనించవచ్చు తెలుగు ప్రాంతల్లో అప్పటి తెలంగాణాలో నిజాం పాలన ఉండేది. ఆంధ్ర, రాయలసీమ ప్రాంత్రాలు దాదాపు రెండు శతాబ్దాల వరకు బ్రిటిష్ పాలనలో ఉండేవి. తెలంగాణలో, ముస్లింల పాలన కాలంలో వారి భాష అయిన ఉర్దూ తెలుగు భాషపై ఎంతో ప్రభావం చూపిందని చెప్పవచ్చు. చాలా ఉర్దూ, అరబిక్, పర్షియన్ పదాలు తెలుగు పదాలలోకి రావడం జరిగింది. ఆంధ్ర రాయలసీమల బ్రిటిష్ వారి పాలనలో ఉండటం వలన ఆంగ్ల పదాల ప్రభావం కూడా తెలుగు పై పడింది.

తెలుగు భాషా ఎప్పుడు ఏర్పడింది అన్న ప్రశ్నకు సమాధానం భాషా శాస్త్రవేత్తల అంచనా మేరకు గమనించినట్లయితే, తెలుగు భాష 2500 ఏళ్ళు క్రితం ద్రవిడ భాషల్లో నుండి విడివడి స్వతంత్ర భాషగా ఏర్పడింది అని చెప్పవచ్చు. తాజా సర్వేల ప్రకారం భారతదేశంలో ఎక్కువ ప్రజలు మాట్లాడే మూడవ భాష మన తెలుగు భాష. హిందీ, బెంగాలీ భాషలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి.



**Md. Husna,**

**I B.Com(B&AT).**



ہر چیز مسبب سبب سے مانگو
منت سے لجاجت سے ادب سے مانگو
کیوں غیر کے آگے ہاتھ پھیلاتے ہو
اگر بندے ہو رب کے تو رب سے مانگو

تشریح :- امجد حیدرآبادی اس رباع میں کہتے ہیں کہ ہم اللہ کے بندے ہیں ہمارا مالک حقیقی اللہ ہے اس لئے ہم کو ہر چیز اللہ ہی سے مانگنی چاہیے اور بندے کو مانگنے کا سلیقہ بھی آنا چاہیے، عاجزی، انکساری اور با ادب بن کر اللہ سے مانگیں تو اللہ تعالیٰ ضرور عطا فرمائے گا

امجد حیدرآبادی کی رباعی

Name :- Mohammad Husna.

Group :- 1st B.com Banking Insurance

Reg. NO :- 22203023



# PHOTO GALLERY











# Students Presentation in Literary Forum















INVITATION
Govt. College for Women (A), Guntur
LITERARY FORUM
Meeting – 6
Topic : Elements of a Sentence
by
Sri Chandrasekhar Rao
(Lecturer in English)
Participating Students
Sk. Sannaa (II TTM)
Sk. Asma (II TTM)
G. Prashanti (II TTM)
VENUE : SEMINAR HALL
Date & Time : 17.06.2023 ; 4 P.M to 5 P.M


ఆహ్వానం
ప్రభుత్వ మహిళా కళాశాల(స్వ.ప్ర.), గుంటూరు
సాహిత్య వేదిక (LITRARY FORUM) - 7
ఓల్గా రచించిన - విముక్త
సమీక్షకులు
డా. యస్. దివిజాదేవి(తెలుగు అధ్యాపకురాలు)
విద్యార్థుల రచనా సమర్పణలు
యం. కనక దుర్గ I B.Sc (MSCS)
బి. దేవిశ్రీ I B.Sc (MSCS)
యం. లావణ్య I B.Com (G)
వేదిక : సెమినార్ హాల్
తేదీ & సమయం : 01.07. 2023-సాయంత్రం
4.00 గం. నుండి 5.00 గం. వరకు.